


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్


epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00




NARAYANA'S LANDMARK VICTORY IN JEE MAIN 2025
TOP 1000 Ranks in Open Category
AIR 207 AIR 215 AIR 237 AIR 247 AIR 252 AIR 268 AIR 271 AIR 274
AIR 276 AIR 281 AIR 284 AIR 285 AIR 285 AIR 296 AIR 301 AIR 305
AIR 312 AIR 315 AIR 320 AIR 324 AIR 326 AIR 327 AIR 328 AIR 337
AIR 339 AIR 347 AIR 360 AIR 367 AIR 377 AIR 383 AIR 386 AIR 388
AIR 388 AIR 390 AIR 392 AIR 403 AIR 415 AIR 419 AIR 429 AIR 441
AIR 442 AIR 461 AIR 466 AIR 481 AIR 483 AIR 484 AIR 486 AIR 494
AIR 495 AIR 502 AIR 508 AIR 510 AIR 513 AIR 521 AIR 530 AIR 541
AIR 549 551 AIR 560 AIR 566 AIR 573 AIR 577 AIR 586 AIR 597
AIR 600 AIR 601 AIR 616 AIR 617 AIR 622 AIR 623 AIR 626 AIR 633
AIR 635 AIR 650 AIR 685 AIR 691 AIR 692 AIR 693 AIR 705 AIR 706
AIR 712 AIR 713 AIR 732 AIR 734 AIR 737 AIR 744 AIR 752 AIR 754
AIR 767 AIR 775 AIR 777 AIR 786 AIR 787 AIR 795 AIR 797 AIR 799
AIR 802 AIR 804 AIR 808 AIR 815 AIR 827 AIR 834 AIR 849 AIR 867
AIR 874 AIR 908 AIR 911 AIR 926 AIR 927 AIR 943 AIR 944 AIR 949
AIR 951 AIR 955 AIR 956 AIR 961 AIR 972 AIR 978 AIR 980 AIR 989
NARAYANITES RULE
ALL CATEGORY RANKS IN 2025
13 Ranks in Top 10
99 Ranks in Top 100
625 Ranks in Top 1000
TOTAL NO. OF SELECTIONS 22315
NARAYANA® EDUCATIONAL INSTITUTIONS
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice
Toll Free: 1800 102 3344
#YourDreamsAreOurDreams
www.narayanagroup.com

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 31 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 95 ర్యాంకులు

epaper.vaartha.com WWW.VAARTHA.COM మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00



## JEE MAIN 2025 Results

Infinity Learn BY SRI CHAITANYA

# తల్లిదండ్రులు గర్వపడే క్షణం!

ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ నుండే ఓపెన్ కేటగిరిలో 100 లోపు 10 ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య రెసిడెన్షియల్ ప్రోగ్రాములతో పోటీపడే విద్యాసంస్థే లేదు

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
300 కి 300 మార్కులతో పాటు 10 లోపు 4 ర్యాంకులు
శ్రీచైతన్యవే




### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 31 ర్యాంకులు

Total Qualified Ranks for JEE Advanced 2025 **22,094** అందిన సమాచారం మేరకు

### తెలంగాణలో ఏ జిల్లాలో చూసినా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు, టాప్ 1000లోపు ర్యాంకులు అత్యధికంగా శ్రీచైతన్య రెసిడెన్షియల్ విద్యార్థులవే

| RANK | Name |
|---|---|
| 1 | VANGALA AJAY REDDY |
| 31 | BANDARI RUSHMITH |
| 39 | S SAI RISHANTH REDDY |
| 43 | K MUNI SAI YADAV |
| 44 | GORRE NITHIN REDDY |
| 53 | U RAMA CHARAN REDDY |
| 66 | SHAGANTI THRISHUL |
| 70 | LAXIBHARGAV MENDE |
| 71 | D CHETAN RAO |
| 73 | V PRAVAS REDDY |

వివిధ కేటగిరిల్లో ఒక్క తెలంగాణ నుండే 100 లోపు ఆలిండియా ర్యాంకులు **46**

### శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు 100లోపు 15 మంది

| RANK | Name |
|---|---|
| 12 | SAURAV |
| 22 | LAKSHYA SHARMA |
| 32 | BHAVESH JAYANTHI |
| 33 | UJJWAL KESARI |
| 36 | PRADISH GANDHI S |
| 41 | PRASANNA KS |
| 56 | ARNAV NIGAM |
| 60 | SAMUDRA SARKAR |
| 61 | SOHAN KALIDAS CHELEKAR |
| 64 | B VIKRAM RAJA |
| 75 | P H S SURYA KARTHIK |
| 76 | YASH KUMAR |
| 81 | P PRANAYA SAI MUKESH |
| 89 | ADITYA SINGH |
| 91 | JAY AGARWAL |
| 94 | V ESWAR KARTHIK |
| 96 | SAKSHAM GARG |
| 97 | RANVEER SINGH VIRDE |

### ALL-INDIA ALL CATEGORY RANKS BELOW TOP 10

| RANK | Name | Appl No |
|---|---|---|
| 1 | VANGALA AJAY REDDY | 250310255592@ |
| 2 | THANDU YOGITHAA | 250310612207% |
| 3 | BANDARI RUSHMITH | 250310395238$ |
| 4 | V ESWAR KARTHIK | 250310236425@ |
| 5 | K MUNI SAI YADAV | 250310488636$ |
| 6 | B VIKRAM RAJA | 250310322700$ |
| 7 | SHAGANTI THRISHUL | 250310500008$ |
| 8 | LAXIBHARGAV MENDE | 250310248080$ |
| 9 | D CHETAN RAO | 250310635984$ |
| 10 | P H SAI SURYA KARTHIK | 250310407861$ |

@ EWS | % OBC NCL PWBD | $ OBC

| ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు | ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరి 100 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు |
|---|---|---|---|
| 31 ర్యాంకులు | 95 ర్యాంకులు | 98 ర్యాంకులు | 579 ర్యాంకులు |

Sri Chaitanya Educational Committee INDIA

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

FOR JEE MAIN & ADVANCED
www.srichaitanya.net
Scan the QR code for offer on JEE Courses

**IIT-JEE & NEET LONG-TERM 2026**
ADMISSIONS OPEN FOR NEET : 040 66 06 06 06

**HYDERABAD**
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

**VIJAYAWADA**
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666
9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

**VISAKHAPATNAM**
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP

# విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ కరవు

**పల్లాపు నాగమణీంద్ర**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలను కట్టడి చేయాల్సిన పర్యవేక్షణా అధికారులు సక్రమంగా వ్యవహారించకపోవడం మూలంగానే ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతోపాటు వివిధ ఎన్‌జీవో సంఘాలు విమర్శిస్తున్నాయి. గుర్తింపు లేకుండానే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ కొనసాగుతున్నప్పటికీ వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రైవేటు పాఠశాలలను స్థాపించడానికి అనుమతించిన తరువాత వాటికి గుర్తింపును ఇస్తేనే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గుర్తింపు రాకముందు నుంచేఅడ్మిషన్లను తీసుకుని పాఠశాలలను కొనసాగిస్తున్నారు. తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నప్పటికీ పలు ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌తోపాటు జూనియర్ కాలేజీలు సైతం గుర్తింపు లేకుండానే కొనసాగుతున్నాయి. అయితే ప్రైవేటు స్కూల్స్‌కి గుర్తింపు లేకున్నప్పటికీ అడ్మిషన్లను తీసుకుంటూ తమకు గుర్తింపు ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయనే విమర్శలున్నాయి. పలు విద్యార్థి సంఘాలు కూడా గుర్తింపు లేని ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూల్స్ సుమారు 4వేల నుంచి 5వేల ఉంటాయనేఅంచనా. వాటిలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే సుమారుగా 1500 వరకు ఉంటాయని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌గుర్తింపు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటాయి. అయితే వాటికి పాఠశాల విద్యశాఖ గుర్తింపు ఇవ్వక ముందే అడ్మిషన్లను తీసుకుంటున్నారు. దీంతో పాఠశాల కొనసాగుతూనే ఉంటుంది. ఆ తరువాత ఎప్పుడో గుర్తింపు వస్తుంటుంది. అలా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలు ఏమిటనేది డీఈవోలకు, ఎంఈవోలకు తెలుసు. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న విషయం సైతం ఎంఈవో, డీఈవోలకు తెలిసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు.. అధికారులు మిలాఖత్ కావడం వల్లనే ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42,901 ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 28వేలవరకు ప్రభుత్వ స్కూల్స్ ఉండగా.. మిగిలిన 12వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి.



ఇవన్నీ గుర్తింపు పొందిన పాఠశాలలు. 1వ తరగతి నుంచి 7వ తరగతివరకు గుర్తింపు ఇచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)కి ఉంటుంది. 8వ తరగతి వరకు గుర్తింపును ఇవ్వాలంటే రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ)కి అధికారం ఉంటుంది. ఇక 10వ తరగతి వరకు అనుమతి ఇవ్వాలంటే ప్రభుత్వం(పాఠశాల విద్య డైరక్టర్, కమిషనర్)కి అధికారం ఉంటుంది. హైదరాబాద్ మినహా జిల్లాల్లో మొదటి 1 నుంచి 7వ తరగతి వరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే మొదటి సంవత్సరం అనుమతి రాకపోయినప్పటికీ వారు అడ్మిషన్లను తీసుకుంటారు. ఎందుకంటే 7వ తరగతి వరకు వారికి కామన్ బోర్డు పరీక్షలు ఉండవు కాబట్టి.. అడ్మిషన్లను తీసుకుంటారు. ఒకటి, రెండు సంవత్సరాలు గడిచిన తరువాత అధికారులను ఏదోరకంగా మభ్యపెట్టి గుర్తింపును తెచ్చుకుంటారు. ఆ తరువాత 7నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అలా దరఖాస్తు చేసుకొని మరో ఏడాది, రెండేళ్లల్లో వారి స్కూల్‌లోని పిల్లలు 10వ తరగతిలోకి వచ్చేనాటికి పూర్తి స్థాయిలో 10వ తరగతి వరకు గుర్తింపును తీసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఎక్కువగా 10వ తరగతి వరకు అనుమతి కోసం ప్రైవేటుస్కూల్స్ దరఖాస్తు చేసుకుంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటిలో వెంటనే గుర్తింపు వచ్చేది కార్పొరేట్ స్కూల్స్‌కి, పెద్దస్థాయిలో స్కూల్‌ను ఎస్టాబిష్ చేసే వారికి గుర్తింపు వెంటనే వస్తుంది. మిగిలిన వాటికి ఏడాది లోపు. ఒక్కోసారి స్కూల్ ప్రారంభించిన తరువాత రెండో సంవత్సరంలో గుర్తింపు లభిస్తున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి ఏడాది కూడా సుమారు 400 నుంచి 500 వరకు కొత్తగా ప్రైవేటుస్కూల్స్ అనుమతికోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటన్నింటికీ అదేఏడాదిలో అనుమతి లభించదు. కానీ స్కూల్ ప్రారంభించుకోవడానికి వారికి పర్మిషన్ ఇస్తారు. పర్మిషన్ ఇవ్వడం వేరు. పాఠశాలకు గుర్తింపు ఇవ్వడం వేరు. కానీ పాఠశాలలను ప్రారంభించే యాజమాన్యాలు మాత్రం మాకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని చెప్పి స్కూల్‌ను ప్రారంభించి అడ్మిషన్లను తీసుకుంటూ ఉంటారు. ఇలా పర్మిషన్ లేకుండా కొనసాగే స్కూల్స్ వివరాలను ఒకరకంగా చెప్పాలంటే పాఠశాల విద్యాశాఖ అధికారుల దగ్గరకూడా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చనే అనుమానాలను పలుసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏడాదికూడా 10వ తరగతిలో అనుమతి ఇవ్వాలని పరీక్షలకు ముందు పాఠశాల విద్యాశాఖకు దరఖాస్తులు వస్తుంటాయి. వాటిని పరిశీలించి విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారిని 10వ తరగతి పరీక్షలకు అనుమతిస్తూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ప్రతిఏడాది జరుగుతుంటాయి. అయితే ఒక్కోఏడాది వాటి సంఖ్య మారుతూ ఉంటుంది.

2025-26లో కొత్తగా పాఠశాలలను ప్రారంభించడానికి అనుమతించాలని కోరుతూ సుమారు 500వరకు దరఖాస్తులు వచ్చినట్టు ఉన్నతాధికారులు చెప్పారు. ప్రైవేటు స్కూల్ కొత్తగా ప్రారంభించాలంటే ఉండాల్సిన మౌలిక వసతులు, ప్లేగ్రౌండ్‌తో పాటు టీచర్లు, బోధనేతర సిబ్బంది, భవనాలు తదితర వాటిన్నింటిని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించే సమయంలో ప్లేగ్రౌండ్‌ను ఎక్కడో చూపిస్తారు.. కానీ పిల్లలను అక్కడికిఒక్కరోజూ కూడా తీసుకెళ్లని పరిస్థితిఉంటుంది. అయినప్పటికీ అధికారులు పాఠశాలకు గుర్తింపును ఇస్తుంటారు. ఇక పాఠశాల ప్రారంభించిన తరువాత ఫీజుల విషయంలోనూ ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవ హారిస్తుంటారు. ఒక్కోస్కూల్ ఒక్కోరకంగా ఫీజులను వసూలు చేస్తారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైనఫీజు, ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజుకార్పొరేట్, ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ స్కూల్స్‌లో మరోరకమైన ఫీజులుంటాయి. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ తమ నివేదికలను సమర్పించగా కమిటీప్రతి పాదనల మేరకు ఫీజులపై చట్టం చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టుఇప్పటికే ప్రకటించింది. అయితే వచ్చేవిద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఫీజుల చట్టం వస్తుందా? లేదా?అనే అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల పరిస్థితి మరోరకంగా ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇంటర్‌బోర్డు అనుమతి కోసం ప్రైవేటు, కార్పొ రేట్ కాలేజీలు దరఖాస్తు చేసుకుంటాయి. ప్రతిఏడాదిసుమారు 1500 నుంచి 1700వరకు గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకుంటాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో పలు సర్టిఫికెట్లను సమర్పించాల్సిఉంటుంది. ప్రభుత్వం (ఇంటర్‌బోర్డు) సూచించిన అన్నిరకాల పత్రాలను సమర్పిస్తేనే ఇంటర్ బోర్డుప్రైవేటు,కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపును ఇస్తుంది. అయితే గత నాలుగేళ్లుగా ఫైర్‌ఎన్‌వోసీ లేకపోవడంతో సుమారు 450ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు అనుమతి ఇవ్వడంలేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వం దగ్గరకువెళ్తుండటంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకొని వారికి అనుమతి వస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ●

ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకుంటాయి. తమ కాలేజి గుర్తింపు ఉందని చెబుతారు. ఒకవేళ ఎవరైనా ఇంటర్ బోర్డులో గుర్తింపులేదని గుర్తు చేస్తే తమకు గుర్తింపు వస్తుందని కొంచెం ఆలస్యం అవుతుందని చెబుతారు. తరువాత ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలోరాష్ట్ర వ్యాప్తంగా ఉన్నకాలేజీ యాజమాన్యాలుప్రభుత్వం దగ్గరికి వెళ్లిఅనుమతి తెచ్చుకుంటున్నాయి. కొన్నికార్పొరేట్ కాలేజీలకు నాలుగు బ్రాంచ్‌లకు అనుమతి ఉన్నప్పటికీ 6 నుంచి 8 బ్రాంచ్‌లను కొనసాగిస్తున్నారు. వారి కార్పొరేట్ కాలేజీల్లో చదివించి వార్షికపరీక్షలను మాత్రం గుర్తింపు ఉన్నఏదో ఒక అనామకకాలేజీ నుంచి రాయిస్తున్నారు. ఈవిషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో వసూలు చేస్తున్న ఫీజులను అయితే పేద,మధ్యతరగతి వారు భరించ లేని పరిస్థితుల్లోఉంటున్నాయి. సాధారణంగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఏడాదికి రూ. లక్షనుంచి రూ. 4.50 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ లేకుండా కేవలం డే స్కాలర్‌గా కొనసాగే కాలేజీల్లో రూ.లక్షవరకు వసూలు చేస్తుండగా రెసిడెన్షియల్ విధానంలో కొనసాగే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అయితే ఏకంగా రూ. 4.50లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వాటిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సీవోఈ) బ్రాంచ్‌లనీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ అని,నీట్ అని,ఐఐటీ ఫౌండేషన్ అనేపేర్లతోకొనసాగిస్తూ లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారు. వాస్తవంగా అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజును మొదటిసంవత్సరం వారికి రూ.1960కాగా ద్వితీయ సంవత్సరం వారికి రూ.1990వసూలు చేయాలి.కానీ ఏప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా ఈఫీజులను వసూలు చేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

తమిళనాడు

# అంతుబట్టని వ్యూహం

**ఎ.వి.వి ప్రసాద్**

దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో తమిళనాడు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. మరీ ముఖ్యంగా డిఎంకె ఆధ్వర్యంలోని స్టాలిన్‌ప్రభుత్వం కేంద్రంపై ఒంటి కాలిపై లేస్తోంది. నీట్ అమలు పైనా, త్రిభాషా సూత్రం అమలు పైనా, నియోజకవర్గాల పునర్విభజన అంశంలోను కేంద్రంపట్ల స్టాలిన్ తీవ్రవ్యతిరేకతతో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రాల స్వయంప్రతి పత్తిని పరిరక్షించుకనేందుకు ఏకంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసారు. గతంలో అంటే తన తండ్రి ఎం కరుణానిధి కాలంలో కూడా ఇలాగే కమిషన్లు వేసారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పెత్తనంపెరుగుతోందని, అదితమిళనాడుపై పెత్తనం ఎంతమాత్రం వీలుకాదని తెగేసి చెపుతున్న స్టాలిన్ తమిళనాడుకు స్వయంప్రతిపత్తిని సాధించే దిశగా అడుగులువేసారు. రాష్ట్రాల హక్కులను ప్రస్తుత కేంద్రం హరించివేసే పరిస్థితులు అలుముకున్నాయని స్టాలిన్ హెచ్చరించారు. రాజ్యాంగంలోనినిబంధనలు పునఃసమీక్షించాలని కేంద్ర రాష్ట్ర సంబంధాలపై అమలులో ఉన్న విధానాలు చట్టాల సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. కేంద్రరాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలే కాని ఒకరిపై ఒకరు పెత్తనం ఆధిపత్యం చెలాయిస్తే రాష్ట్రాల హక్కులు నిర్వీర్యమైపోతాయన్న భావన ఆయన వ్యక్తం చేస్తున్నారు.దీనివల్ల కేంద్రరాష్ట్రాల మధ్య సమతూకం దెబ్బతింటున్నదని ఆందోళనఆయనలో కనిపించింది. 1969లో కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జస్టిస్ రాజమన్నార్ అధ్యక్షతన కమిటీవేసారు. ఇలా 1983లోజస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్, 2007లో జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ కమి షన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై అధ్యయనం చేసి సిఫారసులు చేసాయి.ఇప్పుడు స్టాలిన్‌కూడా తన తండ్రిబాటలోనే నడిచారు. కేవలం ఇదొక్కటే కాదు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవితో ఉన్నఅభిప్రాయబేధాలు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గవర్నర్‌కు పంపించిన పది బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై ఆయన తీవ్రంగా విభేదిస్తున్నారు. ఇదే విషయమై సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన స్టాలిన్ సర్కారుకు భారీఊరట లభించిందనే చెప్పాలి. రాష్ట్రపతికి పం పించిన గవర్నర్ బిల్లులను మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే వాటిని ఆమో దించినట్లుగానే పరిగణించాల్సి ఉంటుందని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు ప్రతిఅందిన వెంటనే గవర్నర్‌వద్దపెండింగ్‌లో ఉన్న పది బిల్లులపై స్టాలిన్ సర్కారు గజిట్ నోటిఫికే షన్ జారీచేసి చట్టరూపంలోకి తెచ్చేసింది. బహుశా దేశచరిత్రలో గవర్నర్ ఆమోదం లేకుండా బిల్లులను చట్ట రూపంలోకి తెచ్చిన ఘనట స్టాలిన్‌దే కావచ్చు. నిజానికి ఈ పది బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపించినా గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అది చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చింది. వాటికి గవర్నర్ ఆమోదం లభించినట్లుగానే పరిగణిస్తున్నట్లు పేర్కొంటూ రాజ్యాంగంలోని 142 అధికరణం కింద తనకు సంక్రమించిన విశేషాధికారాలతో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తీర్పు ప్రతి అందుబాటులోకి వచ్చిన వెంటనే స్టాలిన్ ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. సుప్రీం తీర్పు ఆధారంగానే వాటికి చట్టరూపం కల్పిస్తున్నట్లు కూడా వివరించింది. వీటిలో తమిళనాడు వర్సిటీలు, ఫిషరీస్ వర్సిటీ, వైస్‌ఛాన్సలర్ల బిల్లులు వంటి కీలక బిల్లులు ఉన్నాయి. స్టాలిన్‌సర్కారు ఈ అంశంలో సఫలీకృతం అయిందనే చెప్పాలి. ఇక పునర్విభజన అంశానికివస్తే మొత్తం బిజెపి యేతర రాష్ట్రాలను ఏకంచేసే పనిలోపడ్డారు స్టాలిన్. ఇందుకోసం ఒక సమావేశమే నిర్వహించారు. ప్రత్యేకించి ఒక న్యాయకమిషన్‌నే ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా సూచనలు తీసుకునేందుకు నిర్ణయించారు. సమావేశానికి బిజెపి యేతర పార్టీల సీఎంలు, నాయకులు పలువురు రావడం స్టాలిన్‌కు మరింత బలం పెంచింది. కుటుంబ నియంత్రణ పాటించడంవల్ల దక్షిణాది లో జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే నియోజకవర్గాలు తగ్గిపోతాయని, తద్వారా పార్లమెంటులో దక్షిణాదిరాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గుతుందని, ఆపై కేంద్రం తన ఇష్టానుసారం వ్యవహరించే వీలు మనమే కల్పించినట్లవుతుందని స్టాలిన్ వాదించారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా మనమే పోరాడాలంటూ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ఇలా వరుసవెంబడి కేంద్రంపై పోరాడుతున్న స్టాలిన్‌రాజకీయ వ్యూహాన్ని ఎవ్వరూ అంచనా వేయలేకుండా ఉన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు రానున్న తమిళనాడులో మళ్లీ డిఎంకె పాలనాపగ్గాలు చేపట్టేవిధంగా ఆయన తన నాయకత్వ పటిమను చూపిస్తున్నారనేది వాస్తవం. అందుకోసం ఇప్పటి నుంచే ప్రజల్లో తన స్థానం సుస్థిరపరుచుకునేందుకు కొత్తకొత్త వ్యూహాలన్నీ అమలు చేస్తున్నారు. ఎఐఎడిఎంకె బిజెపితో పొత్తులు పెట్టుకోవడంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎఐఎడిఎంకెతో కలిసి పోటీ చేస్తుందని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే ఏర్పాటు ఖాయంఅన్న అమిత్‌షా వ్యాఖ్యలకు కౌంటర్‌ఇస్తూ దేశంలో ఎక్కడైనా షా వ్యూహం చెల్లుబాటవుతుందేమోకాని తమిళనాడులో ఏ షా వచ్చినా చెల్లుబాటు కాబోదని, మళ్లీ అధికారంలోకి వచ్చేది కూడా డిఎంకె పార్టీయేనంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేసారు. ఇలా చెప్పుకుంటూ పోతుంటే స్టాలిన్ ఎన్నికల కోసం కేంద్రంపై నిత్యం పోరాటంచేస్తున్నట్లుగా అంతుబట్టని వ్యూహంతో వెళుతున్నారని స్పష్టం అవుతోంది. అయితే ఇలా కేంద్రంపై దూకుడు ప్రదర్శించిన రాష్ట్రాలు గడ్డుపరిస్థితులు ఎదుర్కొన్న సందర్భాలు చరిత్రలో లేకపోలేదు. గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని స్టాలిన్ ముందుకు వెళితే ఆయన అనుకుంటున్నట్లు మళ్లీ అధికారం ఆయనే చేపట్టవచ్చునేమో. ●



స్టాలిన్

సూడాన్

# అంతర్యుద్ధంతో అట్టుడికిపోతున్న సూడాన్

**గన్ని మోహన్**

ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న అతిచిన్న పేద దేశంలో అంతర్యుద్ధం రగులుతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దేశంలోని అంతర్యుద్ధం రెండు వర్గాల మధ్య కాకుండా రెండు గ్రూపుల మధ్య పోరుగా మారుతోంది. ఐదుకోట్ల జనాభా ఉన్నఈ చిన్నదేశం వాస్తవవానికి ప్రపంచంలోని పేదదేశాల్లో ఒకటి. ఈజిప్టు, లిబియా, ఛాద్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణసూడాన్, ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో మిలిటరీ కమాండెంట్‌కు రెబెల్ గ్రూపులకు మధ్య నడుస్తున్న పోరులో అమాయక పౌరులు చనిపోతున్నారు. గడచిన రెండేళ్లుగా జరుగుతున్న ఈ పోరులో మొత్తం 29,600 మందికిపైగా చనిపోయారు. 2023 ఏప్రిల్‌నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న ఈపోరు ఏ దశగాసాగుతుందన్నది అంతుబట్టకుండాఉంది. ఈ దాడుల వల్ల సుమారు కోటి 30లక్షల మందికి పైగాపౌరులు సూడాన్‌ను వదిలిపొరుగు దేశాలకు వలసలు వెళ్లిపోయారు. తాజాగా గడచిన రెండు రోజుల్లోనే 300 మందికిపైగా పౌరులు మరణించినట్లు ఐక్య రాజ్యసమితి ధృవీకరించింది. ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్‌ప్రాంతంలోని జామ్జమ్, అబూషాక్ శిబిరాలపై దాడులు చేసాయి. మృతుల్లో పది మంది అంతర్జాతీయ పునరావాస సాయం కేంద్రానికి సంబంధించినవారు కూడా ఉన్నారు. ఈ శిబిరాల్లో జరిగినకాల్పుల్లో చనిపోయిన వారిలో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎఫ్ దాడుల కారణంగా ఒక్క ఈవారంలోనే 80వేల కుటుంబాలు తరలివెళ్లిపోయాయి. సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆర్‌ఎస్‌ఎఫ్ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణతో ప్రారంభమైన ఈ అంతర్యుద్ధానికి ఇప్పట్లో ముగింపు ఎక్కడా కనిపించడంలేదు. ఒకదశలో రెబెల్‌గ్రూప్ రాజధాని ఖర్టూమ్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. అయితే ఆర్మీ తిరిగి పట్టుబిగించడంతో ఖర్టూమ్‌ను తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. వాస్తవానికి ఆఫ్రికా దేశాల్లో తరచూ ఈ అంతర్యుద్ధాలు మామూలే. మిలిటరీ తిరుగుబాట్లు ఈదేశాల్లో సర్వసాధారణం. కేవలం పదవీకాంక్ష ప్రబలిపోతుండటం వల్లనే ఇలా తిరుగుబాటు ధోరణి ప్రబలిపోతున్నదని చెప్పవచ్చు. ఇప్పటికీ ఎరిత్రియా, ఇథియోపియా, దక్షిణసూడాన్ దేశాల్లో ఇదే పరిస్థితి. కేవలం ఆధిపత్యంకోసమే జరుగుతున్నఈయుద్ధం రానురాను రక్తపాతం సృష్టిస్తోంది. గతంలో 2018/ 19లో ఇలాగే జరిగిన తిరుగుబాటుతో ఆనాటి అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్‌ను గద్దె దించి అప్ప టినుంచి సైనికపాలనకు శ్రీకారం చుట్టారు. ఆర్మీ లోని అబ్దేల్ ఫట్టా అల్ బుర్హాన్ బాధ్యతలుచేపట్టి పాలన సాగిస్తున్నారు. ఇదేప్రభుత్వంలో కొనసా గిన ఆర్‌ఎస్‌ఎఫ్ మహమ్మద్ హందాన్ హెడిటి డగాలో అబ్దేల్ ఫత్తాపై తిరుగుబాటు ప్రకటించారు. దీనితో సూడాన్ సాయుధశక్తులు ఎస్ ఎఎఫ్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ ఆర్‌ఎస్‌ఎఫ్‌లు ఒకరిపై ఒకరు తలపడుతూ వస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి ఆహారం, హెల్త్, ఛైల్డ్‌కేర్‌వంటి కీలక రంగాల్లో సేవలందిస్తున్నారు. వీరిపైనా ఆర్మీ, ఇటు తిరుగు బాటుదళం రెండూకూడా ఆంక్షలు ప్రకటించడంతో ప్రజలకు సాయంఅందడంలేదు. నిజానికి 2023 అక్టోబరులో మాజీ ప్రధాని అబ్దల్లా హాందోక్ నేతృత్వంలో ఒక కేర్ టేకర్ ప్రభుత్వం ఏర్పడింది. తఖద్దమ్‌గా పిలుస్తున్న ప్రభుత్వం ముందు తటస్తంగానే వ్యవహరించినప్పటికీ ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎఫ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో తిరిగి యధాస్థితికే రావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. లక్షలాది కుటుంబాలు పొరుగు దేశాలకు వలసలు పోతున్నారు. రెబెల్‌గా మారిన ఆర్‌ఎస్‌ఎఫ్ తాము సమాంతర ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. తమకు పట్టు ఉన్నప్రాంతాల్లో ప్రజామోదయోగ్య పాలన అందిస్తామంటూ ఆర్‌ఎస్‌ఎఫ్ అధినేత డాగోలా చెపుతూ వచ్చారు. తకద్దమ్‌లోని కొందరు వచ్చి ఈ ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రభుత్వంలో కలిసిపోయారు. మాజీ ప్రధాని ఏర్పాటుచేసిన తకద్దమ్ మాత్రం ఈ సమాంతర ప్రభుత్వాన్ని తాము గుర్తించడంలేదని, తీవ్రంగా వ్యతిరేకించింది. దేశభవిష్యత్తు దృష్ట్యా ఈ అంతర్యుద్ధం ముగించాలని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ప్రణాళికలతో ముందుకువెళ్లాలని సివిల్ సొసైటీగ్రూపులు పేర్కొంటున్నాయి. ఇప్పటికీ మిలిటరీ ఆంక్షల మధ్యనే సూడాన్‌ప్రజలు జీవిస్తున్నారు. కేవలంఆధిపత్యం కోసంసూడాన్‌లో అమాయక పౌరులు బలయిపోతున్నారు. వందలకు వందలమంది శిబిరాల్లోనే చనిపోతున్నారు. అటు మిలిటరీ, ఇటు ర్యాపిడ్‌సపోర్టు ఫోర్సెస్ మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్యపోరు సూడాన్ భవిష్యత్తును నాశనం చేస్తున్నదన్న భయాలు ఆదేశ ప్రజలను పీడిస్తున్నాయి. ఇప్పటికే అబై ప్రాంతంకోసం దక్షిణసూడాన్, సూడాన్ దేశాలు అలుపెరుగని పోరాటంచేస్తున్నాయి. సాయుధ గ్రూపులు గ్రామస్తులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో సుమారు 55మంది చనిపోవడం మరో 65మంది గాయపడటం జరిగింది. వీరిలో ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళ సభ్యులు కూడా ఉన్నారు. తెగలమధ్య ఈ ప్రాంతంలో జరుగుతున్నదాడులు మామూలైపోయిందని ఆప్రాంత నాయకులు చెపుతున్నారు. రానురాను సూడాన్ పరిస్థితి చూస్తుంటే ఇపుడు మరో ఉక్రెయిన్ మాదిరిగా తయారైంది. రెండేళ్ల నుంచి జరుగుతున్న ఈ యుద్ధానికి ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. అటు రెబెల్‌గ్రూపు, ఇటు మిలిటరీప్రభుత్వం రెండూకూడా భీష్మించుకుని కూర్చున్నాయి. దీనితో ఈ రెండుగ్రూపుల మధ్య ఇప్పుడు అమాయక పౌరులు బలయిపోతున్నారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి, అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్‌లాంటి అగ్రరాజ్యాలు సూడాన్ పరిస్థితిని పరిశీలించి జోక్యంచేసుకుని నయాన్నోభయాన్నో ఈఅంతర్యుద్ధానికి ముగింపు చెప్పకపోతే ప్రపంచ చిత్రపటంలో సూడాన్ అంతరించిపోయేప్రమాదం కూడాలేకపోలేదు. ●



అబ్దుల్‌ఫత్తే

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరకాయలో నెయ్యిలాంటిదే!



డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనల ననుసరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ, ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మన దేశంలో కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈదేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకోబడి ఎన్నికల యజ్ఞంలో పాలు పంచుకుని తమను పాలించే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే. ఈక్రమంలో సదరు చట్టసభల్లో మెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయ పార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషిచేయాల్సిందే. ప్రజాస్వామ్య స్ఫూర్తి తోడుగా చట్ట సభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్ట సభల లోపలా,బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్ట సభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలోవున్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ,అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాల్సిందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభానుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధాన పరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాల నిష్పక్షపాత అమలు కోసం అధికార పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడ అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు. డెబ్బై ఐదుసంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూ.పి.ఏ,నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో,విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను,విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలు పరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో వున్నా అధికార పక్షం,విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతి కోవిదుడూ,అత్యంత సమర్థుడైన నేత యైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ వున్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తి పొడుపులతో, దిమ్మ తిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయసభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలు సందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. ప్రతిపక్షం గొంతు నొక్కడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం కాదా? శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతు నొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలు



పుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శతృవుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్ర పూరిత ఆరోపణలతో ఆమెను పార్ల మెంట్ నుండి బహిష్కరించడం,మహిళా రెజ్లర్ల పై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు,మణిపూర్ మారణహోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్ పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం,అందులోపాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీచేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపై ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మౌన మునులుగానే కొనసాగడం. ఎదురు దాడులకు దిగడంతో పాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి, భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశ పరువు ప్రతిష్టలకు భంగం కలిగే ప్రమాదమున్న నేపథ్యం లో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం. తదనంతరం ఏ చర్చా లేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేక చట్టాలను జారీచేస్తుండడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులను కుంటున్నారు. డెబ్బై ఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో వున్నా, విపక్షంలోవున్నా ఈదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లూ రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమే కేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్చలను కొనసాగించాల్సిందే. ఐతే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృధాచేయరాదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం నేటి వరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్‌చేయకుండా, చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్నిపాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేత పత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గతపదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలువ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా, ఆర్థికాభివృద్ధికి ఆరో ప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గత పదేళ్లలో భారీమొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణల పై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేముసిద్ధమే. మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం,ఆసవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణల పై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే. ఫలితమేదైనా నేడు మన దేశపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్షపార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాలు శాసన సభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 10+4 వెల: 8.00



ఢిల్లీలో కూలిన భవనం.. 11 మంది మృతి 7

25న ఖగోళంలో మరో అద్భుతం 8


## జెఇఇ మెయిన్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు విద్యార్థులు



100 పర్సంటైల్ సాధించిన అజయ్‌రెడ్డి, సాయి మనోజ్ఞ

### తెలంగాణ నుంచి ముగ్గురు.. ఎపి నుంచి ఒకరికి 100 పర్సంటైల్

### 24 మందికి 100 పర్సంటైల్

### ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలతోపాటు ట్రిపుల్ ఐటీల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2025 తుది విడత పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 24 మంది 100 పర్సంటైల్ సాధిస్తే.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండగా.. ఒకరు ఆంధ్రప్రదేశ్ వారున్నారు. జేఈఈ మెయిన్-2025 తుది విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. తుది విడత జేఈఈ మెయిన్‌కి సంబంధించిన ఫైనల్‌కీని శుక్రవారం విడుదల చేయగా.. >>6



టోక్యోలో శనివారం తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

## కొందరు మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు

### ఢిల్లీలో పరిస్థితులను చూసైనా మనం గుణపాఠం నేర్చుకోవాలి..

### తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు పెరగాలి..

### రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నాం: సిఎం రేవంత్

### జపాన్‌లో తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్19:** మూసీ నది ప్రక్షాళనను కొంతమంది అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్నారని, కేవలం కాలుష్యం వల్లే దేశ రాజధాని ఢిల్లీ స్తంభించిపోయే పరిస్థితి ఉందని, ఆ పరిస్థితులను చూసైనా మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అనిఆయన ప్రశ్నించారు. ఆ పరిస్థితులు మనకు ఎదురు >>6


తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు 6
2 జపనీస్ సంస్థలతో టామ్ కామ్ ఒప్పందాలు


## 22న ఇంటర్ ఫలితాలు

### విడుదల చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు నాపంల్లిలోని ఇంటర్ బోర్డులో ఫలితాలను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఈ నెల 10తో మూల్యాంకనం ముగిసింది. దీంతో మూల్యాంకనం తరువాత >>6




శనివారం హైదరాబాద్‌లో ధాన్యం కోనుగోళ్లపై సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

## రికార్డ్ స్థాయిలో యాసంగి

### ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

### 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా..

### 70.13లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్ స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రబీసీజన్‌లో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. శనివారం మధ్యాహ్నం పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్, జాయింట్ కమిషనర్ ప్రియాంకాఏలే, డైరెక్టర్ ప్రసాద్ తదితరులతో కలసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ జిల్లా నుంచి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అంశం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేసిన 57 లక్షల ఎకరాలలో 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు. 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇది తెలంగాణాలో మాత్రమె కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశంలోనే అరుదైన రికార్డ్ నమోదు చేసుకుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 66.7 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా ప్రస్తుత రబీ సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రికార్డ్ స్థాయిలో పండిన పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసినకొనుగోలు కేంద్రాలు, మౌలిక సదుపాయాల >>6



## వివాదంలో స్మితా సబర్వాల్

### ఫొటోలు రీట్వీట్ చేసిన రెండు వేల మందిపై కూడా చర్యలు తీసుకుంటారా?

### హెచ్‌సియు ఘటనలో పోలీసులకు స్మితా సబర్వాల్ సమాధానం

### ఆ మర్మం ఏమిటో? స్మితా సబర్వాల్‌కు ముఖ్యమంత్రి సిపిఆర్‌ఒ కౌంటర్ ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కంచె గచ్చిబౌలి ఘటనపై నకిలీ ఫోటో రీట్వీట్ చేసినందుకు పోలీసులు ఇచ్చిన నోటీసులకు సీనియర్ ఐఎఎస్ అధికారి, పర్యాట క శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. అయితే ఇదే సమయంలో ఆమె పోలీసులకు అడిగిన ప్రశ్నలు సంచలనంతో పాటు దుమారం రేపాయి. గచ్చి బౌలిలో సెంట్రల్ యూనివర్శిటీలో జరిగిన ఘటనలపై ఆర్టిఫిషియల్ ఫోటోను ఆమె రీట్విట్ చేయడం తెలిసిందే.

స్మితా సబర్వాల్‌తో పాటు పలువురు రాజకీయ నేతలు, సెలబ్రటీలు ఈ ఫోటోను రీ ట్విట్ చేయడం విదితమే. మొదట ఈ ఫోటో అసలైనదిగా ప్రచారం జరిగినా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఇది నకిలీదని తేల్చడంతో ఈ ఫోటోను అందరు తొలగించారు. ఇలా తొలగించిన వారికి పోలీసులు నోటీసులు ఇవ్వగా అందులో స్మితా సబర్వాల్ కూడా వున్నారు. కాగా పోలీసుల నో టీసులకు సమాధానం ఇచ్చిన స్మితా సబర్వాల్ తాను ఒక్కదానినే ఈ ఫోటోను రీట్విట్ చేయలేదని, రెండు వేల మంది దీనిని షేర్ చేశారని వారందరిపైనా చర్యలు తీసుకుంటారా...? అని స్మితా సబర్వాల్ పోలీసులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలా చేయకుంటే తనను మాత్రమే టార్గెట్ చేసినట్లవుతుందని, ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్దంగా వ్యవహరించినట్లవు తుందని >>6

## కల్లాల్లో పంట నీటి పాలు



జనగామ జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో వర్షపునీటిలో మునిగిన ధాన్యం

### పంటలను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

### జనగామ జిల్లాలో వడగండ్లతో రైతులు ఆగమాగం..

### నేలకొరిగిన వరిపంట.. రాలిన మామిడి

### ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్ / జనగామ ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలుచోట్ల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు అతలాకుతలమవుతున్నారు. ఈదురు గాలులతో కూడిన వాన కురవడంతో పెద్దఎత్తున పంటలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కరీంనగర్ జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలీంపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రి పిడుగుపడి తొమ్మిది మంది రైతులకు గాయాలయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభంకాగానే రైతులంతా కొనుగోలు కేంద్రం వద్దకు పరుగులు తీశారు. ఇదే సమయంలో పిడుగు పడడంతో ఆ శబ్దానికే గ్రామానికి చెందిన పారుపల్లి నందిని, వంగపల్లి సుశాంత్‌రెడ్డి, పాకల మల్లయ్య, ఊడెం మంగమ్మ, భీంరెడ్డి భారతమ్మ, భీంరెడ్డి జనార్దన్‌రెడ్డి, వంగపల్లి రంగారెడ్డి, దండ్యాల మల్లారెడ్డి, గంట పద్మ అపస్మారక స్థితిలోకి వెళ్లారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో సుమారు 250 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. రాజుపేటలోని కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసిముద్దయింది. ముస్తాబాద్ మండలం మోహినికుంట, మద్దికుంటలో వరి పంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం >>6





హైదరాబాద్‌లో శనివారం రాత్రి జరిగిన వక్ఫ్ సవరణ నిరసన సభలో ప్రసంగిస్తున్న ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్. సభకు హాజరైన ప్రజలు

## బిల్లు రద్దు అయ్యేవరకు పోరాటం

### దారుసలాం బహిరంగ సభలో ఎంపి అసదుద్దీన్ ఒవైసీ

### వక్ఫ్ బిల్లును ఉపసంహారించుకోవాలని ముస్లిం మత ప్రముఖుల డిమాండ్

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉప సంహరించుకోవాలని ఎఐఎంఐఎం అధ్యక్షులు,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.పదకొండు సంవత్సరాలు నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముస్లిం పట్ల తీవ్ర వ్యతిరేకతతో వ్యహరిస్తున్నారని ఆయన తెలియజేశారు.ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పట్ల తీవ్రంగా విమర్శించారు.వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ దారుసలాంలోని ఎఐఎంఐఎం ప్రధాన కార్యాలం ఆవరణలో శనివారం రాత్రి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు,ఎంఐఎంల ఆధ్వర్యంలో నిరసన బహిరంగ సభ జరిగింది.దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ముస్లిం మత ప్రముఖులు బహిరంగ సభలో మాట్లాడుతూ ముస్లింలకు అన్ని >>6



హాఫీజ్‌పేట్‌లోని ప్రభుత్వ భూమిలో శనివారం అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

## ఆక్రమణలపై విరుచుకుపడ్డ హైడ్రా

### శేరిలింగంపల్లిలో విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

### కోర్టులో తేల్చుకుంటామన్న ఎపి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**హైదరాబాద్ (సైబరాబాద్) ప్రతినిధి, ఏప్రిల్19 ప్రభాతవార్త:** చెరువు కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు కోసమంటూ కాంగ్రెస్ ప్రభు త్వం ప్రయోగించిన హైడ్రా అస్త్రం కేవలం పేదల ఇండ్లపైనే ప్రతా పం చూపిస్తుందన్న విమర్శలను చేదిస్తూ ఈదఫా ఏకంగా ఓ ఎమ్మెల్యే భూఆక్రమణలపైకే దూసుకువెళ్లింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని హాఫీజ్‌పేట్‌లో వందలకోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ శనివారం ఉదయమే రంగంలోకి దిగి అక్కడ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం ద్వారా తన స్వాధీనంలోకి తీసుకుంది. దీంతో పాటే సమీపంలోని రాయదర్గంలో ఆక్రమణలను తొలగించిన ఘటనవివరాలు ఇలావున్నాయి. శేరిలింగంపల్లి మండలం హాఫీ జ్‌పేట్ సర్వేనెంబరు 79లో ఉన్న 39.2 ఎకరాల వివాదాస్పద భూమిలో 15ఏండ్ల క్రితం వసంత హోమ్స్ పేరుతో ఓ సంస్థ విల్లాలను నిర్మించింది. ఈ భూమిలోంచి దాదాపు 5 ఎకరాలు రైల్వే ట్రాక్‌పోగా దాదాపు >>6



## వెయిట్ లాస్‌కు నిద్ర, వ్యాయామం కీలకం

### యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: కేంద్ర మంత్రి అమిత్ షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్19:** దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి,దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి, నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇకరోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను అని చెప్పారు.'నేను >>6



ముర్షిదాబాద్ జిల్లాలో హింసాకాండకు గురైన జాఫ్రాబాద్ ప్రాంతాన్ని శనివారం సందర్శించిన బెంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద బోస్

## తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు

### రెండు జపనీస్ సంస్థలతో టామ్ కామ్ ఒప్పందాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్19:** తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్),రాజ్ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్‌కామ్‌తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.

## కల్లాల్లో పంట నీటి పాలు

>> జరిగింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బాదిగూడ సోంపెల్లి, కోసుగూడ, తలమద్రి తదితర గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించిండంతో వరి, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టం మిగిల్చింది. కామారెడ్డి జిల్లా ఇస్రోజివాడిలో శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపడటంతో కడారి దేవయ్యకు చెందిన 40 గొర్రెలు మృతిచెందాయి. తుజాల్‌పూర్, యాడారం, బీబీపేట, మాందాపూర్, జనగామ తదితర గ్రామాల్లో మామిడికాయలు రాలిపోయాయి. వరి పైర్లు నేలవాలాయి. నిజామాబాద్ జిల్లా దర్పల్లిలో గాలిదుమారం రైతులను ఆగం చేసింది. తూకం వేయడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసింది.

**నేలకొరిగిన వరిపంట.. రాలిన మామిడి**

జనగామ జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో అకాల వగండ్ల వర్షాలతో రైతన్నల పరిస్థితి దయనీయంగా మారుతుంది. శనివారం సాయంత్రం జనగామ జిల్లా రఘునాథపల్లి, బచ్చన్నపేట, తరిగొప్పుల, నర్మెటతోపాటు తదితర ప్రాంతాలలో కురిసిన వడగండ్ల వర్షాలకు పదిరోజుల్లో కోతకు వచ్చిన వరిపంట నీటిపాలైంది. దీనికి తోడు ఈదురుగాలులకు, రాళ్ల వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. అలాగే జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు ప్రాంతాల్లో రైతులు విక్రయించేందుకు తీసుకవచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షానికి తడిసి ముద్దయ్యింది. దీంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అకాలవర్షంతో అన్నదాత ఆగమాగం అయ్యాడు... కష్టపడి పండించిన పంట కండ్లముందే తడిసి ముద్దవుతుంది. పొత్తిళ్లలో ఉన్న బిడ్డ లాగా కంటికి రెప్పలా కాపాడిన పంట కేవలం ఒక్కరోజు కురిసిన వర్షానికి అతలాకుతలమైంది. అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చేసిన నిర్లక్ష్యం వల్లే పంట పూర్తిస్థాయిలో వర్షానికి తడిసిందంటూ రైతులు ఆవేదనతో ఆరోపణలు చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టం కలిగించింది. వారం రోజుల్లో కోతకు వచ్చిన వరిపొలాలు వర్షానికి నేలవాలాయి. చేతికి అంది వచ్చిన ధాన్యం తడవడం, కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బచ్చన్నపేట మండలంలో కేసిరెడ్డిపల్లి, కట్కూర్, కొడవటూరు, బండనాగారం, ఆలింపూర్ బచ్చన్నపేట మండలకేంద్రం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసినట్లు రైతులు వాపోతున్నారు. రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా అకాలవర్షాలతో వరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం అప్పులు చేసి పండించిన పంట అకాల వర్షానికి ధాన్యం తడిసి అన్నదాతలు హారిగోసపడుతూ ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.

అకాల వర్షంతో రైతన్నకు అపార నష్టం జరిగింది. తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం, నర్సాపూర్ తదితర గ్రామాలలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో బీభత్సంగా వర్షం కురిసింది. ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయింది. ఇది ఇలా ఉండగా గాలి బీభత్సానికి మామిడి తోటలలోని కాయలు90శాతం వరకు నేలరాలడంతో రైతులు ఏమీ చేయలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నా రు. మామిడి తోటలకు పెట్టుబడి పెట్టి రాబడి కోసం ఎదురుచూస్తున్న రైతు కంట కన్నీరు మిగిలింది. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలన్నారు.

**వెంటనే స్పందించిన ఎస్ఐ..**

గాలిబీభత్సానికి రోడ్డుకు అడ్డంగా వృక్షాలు విరిగిపడడంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి వెంటనే స్పందించి జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలను పక్కకు తీసి వేయించారు.వెంటనే స్పందించిన ఎస్ఐ కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

నర్మెట మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం రోజున కురిసిన వడగండ్ల వర్షానికి ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. అంతేగాక ఈదురు గాలులతో రోడ్లపక్కన చెట్లు నేలకొరిగినాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి. కాగా, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## వివాదంలో స్మితా సబర్వాల్

>> ఆమె పోలీసులకు వెల్లడించారు.

**ఆ మర్మం ఏమిటో...? స్మితా సబర్వాల్‌కు సిఎం సిపిఆర్ఓ కౌంటర్ ట్వీట్**

కాగా కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గచ్చిబౌలి పోలీసుల నోటీసులకు సమాధానం ఇచ్చే క్రమంలో పోలీసులను ఉద్దేశించి స్మితా సబర్వాల్ చేసిన ట్వీట్‌కు సి ఎం రేవంత్ రెడ్డి సిపిఆర్ఓ కౌంటర్ ట్వీట్ చేశారు. ఆ ఐఎఎస్ అధకారిణి దృష్టి కోణంలో మార్పు ఎందుకు వచ్చింది...? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మా రొచ్చా...? అంటూ సిపిఆర్ఓ ఘాటుగా ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించిన, వన్య ప్రాణులను తరిమిన (సిఎంఓలో ఇరిగేషన్ బాధ్యతలు నిర్వహించిన) వీరే అప్పుడు కపిపించని తప్పు...ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏందో...? అసలు ఆ బాధ వన్య ప్రాణుల కోసమా...? అధికారం కోల్పోయిన వారి కోసమా...? అంటు సిఎం సిపిఆర్ఓ ట్వీట్ చేశారు.

## 22న ఇంటర్ ఫలితాలు

>> పనులను పూర్తి చేసుకొన్న ఇంటర్ బోర్డు ఈ నెల 22న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమైంది. మార్చి 21 నుంచే మూల్యాంకనాన్ని ప్రారంభించగా.. అంతకంటే ముందుగానే మార్చి 10 నుంచే సంస్కృతం మూల్యాంకనాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగించారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేశారు. గత ఏడాది 17 కేంద్రాల్లో మూల్యాంకనం జరగగా.. ఈ ఏడాది అదనంగా వరంగల్, మెదక్‌లోనూ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయడంతో .. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో నాలుగు విడతల్లో మూల్యాంకనం కొనసాగింది. ఇంటర్ పరీక్షలకు 9,96,971 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వారిలో పరీక్షలకు 97 శాతానికిపైగా విద్యార్థులు హాజరైనట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 20-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.సప్తమి సా.6.56
పూర్వాషాఢ ఉ.11.45
వర్జ్యం రా.8.01-9.40
దు.సా.4.40-5.30
శుభసమయం : ఉ.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం** : ప్రయాణాలలో తొందర పాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**మిథునం**: పట్టుదల పెరుగుతుంది. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం** :మీ శక్తి సామర్థ్యాలకు పరీక్షాకాలం. శ్రమ తప్ప ఫలితం ఉండదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం**:వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం.

**కన్య** : ఊహించని విధంగా అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**తుల** : రెండు, మూడు విధాలుగా ఆర్థికలాభాలు పొందుతారు. క్రయ విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం**: ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు**: గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం**:ముఖ్యమైన విషయాలలో ఓటమి తప్పదు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం**:అనుకోని అతిధుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వస్తు సేకరణ.

**మీనం** : కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ధనవ్యయం. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆక్రమణలపై విరుచుకుపడ్డ హైడ్రా

>> 15 ఎకరాల విస్తీర్ణంలో విల్లాలు పుట్టుకొచ్చాయి. మిగతా స్థలం చాలాకాలంగా ఖాళీగానే ఉండగా ఈస్థలంలో తాజాగా షెడ్లు నిర్మించారు. ఈవిషయమై కొందరు స్థానికులు ఫిర్యాదు చేయడంతో స్థల పరిశీలిన చేసిన హైడ్రా కమిషనర్ స్థలాన్ని ఆక్రమించిన వారికి నోటీసులు మంజూరు చేశారు. ఈనేపథ్యంలోనే 40 రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ మైలవరం టిడిపి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తన అడ్వకేట్లతో కలిసివెళ్లి హైడ్రాకు వివరణ ఇచ్చారు. వారిచ్చిన పత్రాలను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్ శనివారం ఉదయం ఆరుగంటల ప్రాంతంలో పోలీసు బందోబస్తుతో రంగంలోకి దిగి జెసిబిలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. స్థలంచుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి అక్కడవున్న భారీ షెడ్లను సైతం కూల్చివేశారు. దీంతోపాటే రాయదుర్గం సర్వేనెంబరు 5/2లోని అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా అధికారులు తొలగించి ప్రభుత్వ భూమిగా బోర్డులు పాతారు.

**నిషేదిత జాబితాలో ఉంది:హైడ్రా**

హాఫీజ్‌పేట్ సర్వేనెంబరు 79లోని 32.2ఎకరాల భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం నిషేదిత జాబితాలో ఉన్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు. వసంత ఎస్టేట్ సంస్థ ప్రభుత్వ వ్యవస్థను తప్పుదోవపట్టించి సర్వేనెంబరు 79/1గా పత్రాలు సృష్టించి విలువైన ప్రభుత్వ భూమిని అక్రమించిందని తెలిపారు. ఇప్పటికే ఈభూమిని సగంమేరకు ఆక్రమించి విల్లాలు నిర్మించి అమ్ముకోగా మిగతా భూమిని తాము స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సర్వేనెంబరు 79లోని భూములపై చాలా ఏళ్లుగా సుప్రింకోర్టులో వివాదం నడుస్తుండగా కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టి అద్దెకిచ్చారని తెలిపారు. కాగా హైడ్రా అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్న భూమి ప్రభుత్వానికి చెందినదిగా బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.

**కోర్టులో తేల్చుకుంటాం: ఎమ్మెల్యే కృష్ణప్రసాద్**

తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా హైడ్రా ఏకపక్షంగా వ్యవహరించి తమభూమిలోని నిర్మాణాలను తొలగించిందని ఈవ్యవహారాన్ని తాము కోర్టులోనే తేల్చుకుంటామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. తాను ఈభూమిని 2003లో కొనుగోలుచేసి 2005లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. అనంతరం మ్యుటేషన్ చేసుకోగా అర్బన్‌ల్యాండ్ సీలింగ్ ఎక్సెస్ ల్యాండ్ అని రెవెన్యూ అధికారులు మ్యుటేషన్ రద్దుచేశారన్నారు. అప్పట్లో అర్బన్‌ల్యాండ్ సీలింగ్ రెగ్యులరైజేషన్ నడుస్తుండగా తనకు అమ్మినవారితో రెగ్యులరైజ్‌కు దరఖాస్తు చేయించానన్నారు. దీనికి ఫీజు తీసుకొని 2007లో మొత్తం భూమికి రెగ్యులరైజ్‌చేసి పొజిషన్‌లో ఉన్న తమకు అప్పగించారని తెలిపారు. 2012లో వసంత సిటీలో విల్లాలు కట్టి విక్రయించానని కొంత భూమిని విక్రయించగా అందులో అపార్టుమెంట్లు కూడా కట్టారన్నారు. మిగతాభూమిని తనవద్దే ఉంచుకోగా 40 రోజుల క్రితం హైడ్రా నుంచి నోటీసు అందిందన్నారు. మీకున్న టైటిల్ నిరూపించుకోండని చెప్పడంతో తాను అడ్వకేట్లతో వెళ్లి అన్ని దస్తావేజులు ఇవ్వగా అవి పరిశీలించి అవసరమైతే పిలుస్తామని చెప్పారన్నారు. అనంతరం హైడ్రానుంచి ఎలాంటి పిలుపు రాకపోగా ఉదయం ఆరు గంటల నుంచే విధ్వంసం సృష్టించారన్నారు. 20 ఏండ్ల నుంచి తాను చేస్తున్న రియలెస్టేట్ వ్యాపారాలకు సంబంధించిన పేపర్లు లోపలే ఉన్నాయని వాపోయారు. తాను నిర్మించుకున్న తాత్కాలిక గోడౌన్లు, 20 ఏండ్ల నుంచి ఉన్న వర్కర్ల రూములు కూల్చారని తెలిపారు. 2023లో అప్పటి రంగారెడ్డి కలెక్టరు ఈ భూములమీద ఎలాంటి వివాదం లేదని, ఈసర్వేనెంబరుపైఎలాంటి కేసులు లేవని మెమో ఇష్యూ చేశారని తెలిపారు. సర్వేనెంబరు 79/1ను 79గా పేర్కొంటూ హైడ్రా కూల్చివేతలు చేయడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి నగరంలో లేకపోవడం దురదృష్టకరమని, ఆయన ఉండివుంటే ఉదయమే వెళ్లి విషయం చెప్పి న్యాయం పొందేవాడినన్నారు. సోమవారం కోర్టుకు వెళ్తామని న్యాయం గెలుస్తుందన్నారు.

## మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు

>> కాకుండా ఉండేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శనివారం జపాన్‌లో తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ ఆశించిన దానికంటే ఎక్కువ ప్రగతి సాధించిందని సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం స్పష్టం చేశారు. తెలంగాణలో డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను చూశామని, నీరు మన సంస్కృతి, అభివృద్ధికి ప్రతీక అని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని మరోసారి సీఎం రేవంత్ స్పష్టం చేశారు రాష్ట్రానికి పెట్టుబడి పెరిగి, అధిక సంఖ్యలో పరిశ్రమలు ఏర్పడాలని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి జపాన్ తెలుగు సమాఖ్య సహకారం అవసరమని ఎవరికి చేతనైనంత సాయం చేయగలిగితే ప్రపంచంతో మనం పోటీ పడొచ్చని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.ఈ తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే.. ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండిసొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు అని పేర్కొన్నారు. ఈనెల 16న ప్రారంభమైన సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన కొనసాగుతూ ఉంది. ఈ పర్యటన సీఎం రేవంత్ దిగ్గజ కంపెనీలైన సోనీ, టయోటా, తోషిబాల సీఈవోలతో భేటీ కానున్నారు. ఇవాళ్టికి నాలుగో పర్యటన జపాన్‌లో పర్యటిస్తున్న సీఎం వేల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూ చేశారు. జపాన్‌లోని పలు ప్రాంతాలను సందర్శిస్తున్నారు. టోక్నోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను సీఎం వీక్షించారు,శనివారం జపాన్ లోని తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 22 వరకు ముఖ్యమంత్రి జపాన్ పర్యటన సాగనుంది.



పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో అల్లర్లతో బాధపడుతున్న ప్రజలతో శనివారం మాట్లాడుతున్న జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్, ఇతర అధికారులు

## రికార్డ్ స్థాయిలో యాసంగి

>> కల్పనలో అధికారులు సమర్థవంతంగా వ్యహరించారని ఆయన ప్రశంసించారు. ధాన్యం కొనుగోళ్లు సున్నితమైన అంశమని అధికారులు అప్రమత్తంగా ఉంటూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతాంగాన్ని చైతన్యపరచాలన్నారు. ఏప్రిల్ రెండో వారం పూర్తి అయ్యేనాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలనీ ఆయన వివరించారు. సన్నాలు పండించిన రైతాంగానికి బోనస్‌లు ఎప్పటికప్పుడు ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. ఇప్పటికి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరిందన్నారు. ధాన్యం కొనుగోలుకు 8,329 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకోగా ఇప్పటికే 7,337 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. సుమారు 88 శాతానికిపై బడి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా ఇవి పి.ఏ.సి.ఎస్,ఐకెపి గ్రూపుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో పూర్తి స్థాయిలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా మిగిలిన జిల్లాలో వరికోతలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆయా దాన్యం కొనుగోలు కేంద్రాలకు గ్రేయిన్ కాలిపర్స్, ఎలక్ట్రానిక్ తూకపు మిషన్లు, మాయిశ్చర్ మీటర్లతో పాటు టార్పాలిన్లు,క్లినర్లు,హస్క్ రిమువర్ వంటి యంత్రాలను తరలించినట్లు ఆయన వెల్లడించారు. మొత్తం 17.5 కోట్ల గన్నిబ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 9.23కోట్ల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 66.65 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థం కలిగిన గోదాములు ఉండగా అందులో 25 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ చేసేందుకు అవకాశం ఉందని మిగిలిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు గాను వ్యవసాయ మార్కెట్ కమిటీ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గోదాములతో పాటు ప్రవైట్ గోదాములలో ధాన్యాన్ని నిలువ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా సన్నాలను గుర్తించేందుకు వీలుగా కేర్నల్ మెట్రిక్, మైక్రో మీటర్లలతో ఫీల్డ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న సన్న బియ్యం పంపిణీలో 25 శాతం నూకలు ఉండడం భారత ఆహార సంస్థ నిబంధనలలో భాగమే నన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫిలిప్పీన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల దాన్యం ఎగుమతి చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే మొదటి దశలో 12,500 మెట్రిక్ టన్నులు పంపించాగా రెండో దశలో పంపిణీకి రంగం సిద్ధమైందన్నారు.

## వక్ఫ్ బిల్లును ఉపసంహారించుకోవాలి

>> విధాల నష్టం కలుగుతున్న వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లింల పట్ల వివక్షత చూపిస్తున్నదని వారు తెలిపారు.దారుసలాంలోని మైదానంలో జరిగిన బహిరంగ సభలో ముస్లిం ప్ల కార్డులు పట్టుకుని వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు.బహిరంగ సభలో మాజీ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్రంలోని మైనార్టీల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.వక్ఫ్ సవరణ బిల్లుకు బిఆర్ఎస్ వ్యతిరేకమని,ఈ విషయంలో బిఆర్ఎస్ అన్ని విధాల మద్దతు ఇస్తుందని ఆయన తెలియజేశారు.తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు ఎంఎం అబ్దుల్లా,వైఎస్ఆర్ సిపి మాజీ ఎమ్మెల్యే అబ్దుల్లా హాఫీజ్‌లు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ బహిరంగ సభలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా ఫజల్ రెహ్మాన్,తెలంగాణ జమాతే ఇస్లామి సంస్థ ప్రతినిధి ప్రొఫెసర్ మౌలానా డాక్టర్ హాసన్ అలీ,ఖాద్రి సంస్థ అధ్యక్షులు ఖాద్రితో పాటు పలువురు ముస్లిం మత ప్రముఖులు ప్రసంగించారు.కాగా ఎంఐఎం శాసన సభ్యులతో పాటు కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళాశాల భవనంపై నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** చదువులో రాణించలేకపోవడం, పలు సబ్జెక్టులలో ఫెయి ల్ కావడంతో మనస్థాపం చెంది ఒక విద్యా ర్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలు కూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం



గంగాధర కృష్ణవేణి (ఫైల్)

తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిలుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెం దిన గంగాధర కృష్ణవేణి (21) గేట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్స రం చదువుతుందన్నారు. ఉగాది పండుగకు సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లిన కృష్ణవేణి శుక్రవారం తల్లి లక్ష్మి మ్మతో కలిసి రాత్రి తొమ్మిది గంటలకు కళాశాలకు చేరుకున్నట్లు తెలి పారు. తల్లితో కలిసి రూమ్‌లో ఉన్న కృష్ణవేణి తెల్లవారుజామున గదిలో నుండి బయ టకు వచ్చి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు విద్యార్థిని మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులు తమ అమ్మాయి చదువులో రాణించ లేకపోవడంతో మనస్థాపంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మృతురాలి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

>> ఫలితాలను రాత్రిపొద్దుపోయాక విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురు ఉండగా.. ఏపీకి చెందిన వారు ఒకరున్నారు.

**9.92 లక్షల మంది హాజరయ్యారు.**

జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరిలో నిర్వహించగా.. జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జరిగాయి. పరీక్షలకు 10,61,840 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9,92,,350 మంది హాజరయ్యారు. తుది విడత పరీక్షకు బాలురు 7,26,205 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6,81,871 మంది హాజరయ్యారు. బాలికలు 3,35,635 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,10,479 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడత పరీక్షలు ముగిసిన నేపథ్యంలో రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ ఫైనల్ స్కోర్‌ను ప్రకటించింది. రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరయ్యారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకున్నారు.

**100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు..**

తెలంగాణకు చెందిన వంగాల అజయ్ రెడ్డి,బన్ని బ్రత మజ్జే, హార్ష్ గుప్త తోపాటు ఏపీకి చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష.. 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌కి మెయిన్‌లో కటాఫ్ మార్కులను ప్రకటించారు. జనరల్ కేటగిరి 93.10, ఈడబ్ల్యూఎస్ కేటగిరి 80.38, ఓబీసీ కేటగిరి 79.43, ఎస్సీ కేటగిరి 61.15, ఎస్టీ కేటగిరి 47.90గా నిర్ణయించారు. ఈ కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2.50 లక్షల మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కలగనుంది. అడ్వాన్స్‌డ్ పరీక్షకి అర్హత సాధించిన వారి నుంచి ఈ నెల 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ సారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ని ఐఐటీ కాన్పూర్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 2న ప్రకటించనున్నారు.

## వెయిట్ లాస్‌కు నిద్ర, వ్యాయామం కీలకం

>> ఎలాంటి అల్లోపతి మందులు ఇన్సులిన్ తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో నిద్ర,వ్యాయామం అత్యంత కీలకం, వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం. మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెబుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి సూచనలు చేసిన గతంలో చేశారు. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు.అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా,వంట నూనెల వినియోగాన్ని 10శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరగించాలని ప్రజలకు సూచించారు.




శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

## కౌన్సిలర్లకు విప్ జారీ, ధిక్కరిస్తే చర్యలు: మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల కోటాలో హైదరాబాద్‌లో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేటి నుండి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు

## ఇకనుండి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం

### విసి ఆచార్య వెలుదండ నిత్యానందరావు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ అస్తిత్వ ప్రకటనలో భాగంగా తెలంగాణ భాషాసాహిత్య సంస్కృతుల పరిరక్షణకు, పోషణకు సాహిత్య సామాజిక చారిత్రిక రంగాలలో విశేష కృషిచేసి తెలంగాణలో చైతన్య జ్యోతులను వెలిగించిన సురవరం ప్రతాపరెడ్డి పేరును శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పెట్టడం ఎంతో సముచితంగా, స్ఫూర్తిదాయకంగా ఉందని తెలుగు విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, విదార్థుల పక్షాన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ నేటి నుండి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కొన సాగుతుందని సోమవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సురవరం ప్రతాపరెడ్డి ఒక విశిష్ట చరిత్రకారునిగా, సామాన్య జనుల జీవితాలను చిత్రీకరించిన కథారచయితగా, రామాయణ మహాగ్రంథంలోని తార్కిక చారిత్రకాంశాలను వెలుగులోకి తెచ్చిన పరిశోధకునిగా అందరికీ తెలుసన్నారు. 354 మంది తెలంగాణ కవుల వివరాలను పేర్కొంటూ గోల్కొండ కవుల సంచిక ప్రచురించి తెలంగాణలో కవులేలేరని అవహేళన చేసిన వారికి తిరుగులేని సమాధానం చెప్పి తెలంగాణ ఆత్మగౌరవ పతాకను ఎగురవేసిన కార్యదక్షుడు ప్రతాపరెడ్డి అని గుర్తుచేశారు. ఆయన ఈ పత్రికను ప్రారంభించి తెలంగాణ ప్రజల్లో పోరాట పటిమను, తెగువను, చైతాన్ని నింపిన ధైర్యశీలి అని కొనియాడారు. సబ్బండవర్గాల జనజీవితాన్ని వైవిధ్యభరితంగా చిత్రీకరిస్తూ సురవరం వ్రాసిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ విశిష్ట పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. తెలుగునాట చరిత్ర అంటే రాజుల చరిత్రనే కాదు సామాన్యుల గురించీ చిత్రీకరించేదే నిజమైన చరిత్రని నిరూపించిన ప్రజాపక్షపాతి సురవరం ప్రతాపరెడ్డి అని స్పష్టం చేశారు. నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణలో ఏర్పాటైన జోగిపేటలో జరిగిన ప్రప్రథమ ఆంధ్ర మహాసభకు అధ్యక్షుడై దిశానిర్దేశం చేసిన చైతన్యశీలి సురవరం ప్రతాపరెడ్డి అని ఉపాధ్యక్షుడు వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు పేర్కొన్నారు.

# స్టేషన్ హౌస్‌ఆఫీసర్లతో డిజిపి భేటీ

## తెలంగాణలో పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నామని వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో డిజిపి జితేందర్ శనివారం భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో అనేక అంశాల గురించి ఆయన ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పోలీసులు ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలుసుకునేందుకు డిజిపి కొంత కాలంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో నేరుగా సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తుండడం తెలిసిందే. ఇందులో భాగంగా పలు జిల్లా లకు చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో శనివారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 నివేదిక ఇటీవల విడుద లయ్యిందని, ఇందులో తెలంగాణ పోలీసు శాఖ కనబరచిన పనితీరుకు ప్రథమ స్థానాన్ని ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ పోలీసు ఒక్క రోజులోనో...? కొన్ని గంటల వ్యవధిలోనే ఈ ఫలితాలను సాధించలేదని, అహర్నిశలు శ్రమించి, సమష్టిగా ముందుకు వెళ్లడం వల్లే సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. తాను సివిల్ సర్వీస్‌కు ఎం పికైన కొత్తలో ఐపిఎస్ పట్ల విముఖత చూపానని, అయితే 33 ఏళ్ల సర్వీసు పూర్తయిన తరువాత తెలంగాణ పోలీసు శాఖలో చేస్తున్నందును గర్వపడుతున్నానని ఆ యన వెల్లడించారు. తెలంగాణ పోలీసు విభాగం కొంతకాలంగా అనేక అంశాలలో జాతీయ స్థాయిలో నంబర్ వన్‌గా వుంటూ వస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్టేష న్ హౌస్ ఆఫీసర్ల పని తీరును తెలుసు కునేం దుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నామని డిజిపి తెలిపారు. పోలీసు అధికారులు తమ విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని డిజిపి కోరారు. ఈ సమా వేశంలో అదనపు డిజిపి మహేష్ భగవత్‌తో పాటు ఏఐజి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయం

## స్థానిక సంస్థల ఎన్నికలపై పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** లోకల్ బాడి ఎన్నికలో బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయపడుతున్నారని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్ల దోచుకున్న మీరు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపితో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారన్నారు.

పదేళ్లలో రాష్ట్రాన్ని దోచు కోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు, మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీకి దాసోహమయ్యారన్నారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బిజెపి రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. సొంత ప్రయోజనాలకే పెద్దపీట వేసిన మీరు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. పదేళ్లలో కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కెటిఆర్ అంటూ ప్రశ్నించారు. పదేళ్లలో మోడీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బిజెపికి ఊడిగం చేసింది నిజం కాదా? అన్నారు. బిజెపికి కట్టు బానిసలా కెటిఆర్ పని చేస్తున్నారన్నారు. బిజెపిపై బిఆర్ఎస్ ప్రేమతోనే హెచ్‌సియుపై రెండు పార్టీ నేతల దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సంఖ్యా బలం లేని బిజెపి మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తుందన్నారు.

లోకల్ బాడి ఎన్నికలో బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయ పడుతున్నారన్నారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం, బిసిలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం, పేదలకు సన్న బియ్యం అందించడం వంటి గొప్ప పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మీ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.

# యాసంగిలో భారీగా విద్యుత్ డిమాండ్

## రికార్డు స్థాయిలో పెరిగినా నిరంతర సరఫరా

### దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఈ యాసంగి పంటల సీజన్‌లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినా ఎక్కడా ఎటువంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేశామని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. గత నెల 20 న 17162 మెగా వాట్ల రికార్డు స్థాయి డిమాండ్ ను ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఇంతగా డిమాండ్ పెరిగినా ఎలాంటి సమస్యలు లేకుండా సరఫరా అందిచడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో సర్కిళ్ల వారీగా సమావేశాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శనివారం సికింద్రాబాద్ సెంట్రల్ సర్కిల్ చివరి ఇంటరాక్షన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు కూడా విద్యుత్ సంబంధిత సమస్యలు లేకుండా చేయగలిగామన్నారు. ఈ వేసవిలో ముఖ్యంగా హైరాబాద్‌లో డిమాండ్ భారీగా పెరిగే సూచనలు వున్నాయని తెలిపారు. గతేడాది మే, 06న 4352 మెగావాట్ల గరిష్ట డిమాండ్ రికార్డు అయ్యిందని, ఈ ఏడాది గరిష్ట డిమాండ్ 5000 మెగా వాట్లను మించే అవకాశం వుందన్నారు. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో అదనంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు, కెపాసిటీ లాంటి పనులు చేపట్టామని, దీంతో డిమాండ్ ఎంతగా పెరిగినా దానికి తగ్గట్టు సరఫరాకి అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. వర్షాలు, భారీ గాలులు వంటి అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు గతంలో చాలా సమయం పట్టేదని, కానీ ఇప్పుడు, ముఖ్యంగా రాత్రి దాదాపు 350 ఫీడర్ల పరిధిలో సరఫరాలో అంతరాయం జరిగినా, చాలా తక్కువ సమయంలో వాటిని పునరుద్ధరించ గలుగుతున్నామని వెల్లడించారు. క్షేత్ర స్థాయి సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించే ఉద్దేశ్యంతో, ఫీడర్ మానిటరింగ్, హెచ్‌టి మీటరింగ్‌లో ఎమ్మార్ విధానం, డిటిఆర్ లోడ్ మానిటరింగ్ కోసం ఎఎమ్మార్ విధానం ప్రవేశపెడతామన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి డైరెక్టర్లు నరసింహులు, నంద కుమార్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పోరాడాలి

## వక్ఫ్ సవరణ చట్టంపై సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు




సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి, బోస్, నరసింహ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా మతాలు, కులాలకు అతీతంగా దేశ పౌరులందరూ ఏకమై తిప్పికొట్టాలని పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మేధావులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త రైతు ఉద్యమం తరహాలో మరో పోరాటానికి నాంది పలికి ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిన బూనాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం ఎవరి కోసం?" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కమతం యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ రౌంట్ టేబుల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నరసింహ్,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని వెచ్చించి మరీ వక్ఫ్ బోర్డు చట్ట సవరణను సాధించుకుందని విమర్శించారు. ఈ బిల్లు ఆమోదం పొందేందుకు అవకాశావాదులైన ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబునాయుడు, బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బేరమాడి మరీ వారి డిమాండ్లను నేరవేర్చుకున్న తర్వాతే ఈ బిల్లుకు మద్దతును తెలిపారని విమర్శించారు. ఈ చట్ట సవరణ అదాని, అంబానిల కోసమేనని, దేశాన్ని గుజరాతీ వ్యాపా రుల నుంచి విముక్తి చేసేందుకు ఉద్య మిం చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సుప్రీం కోర్టులో ఫిల్ దాఖలు చేశారని తెలి పారు. ఒక వైపు న్యాయ పోరాటం, మరో వైపు ప్రజా ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని చెప్పారు. కేరళలో జరగనున్న సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓ విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఇటి నరసింహ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజ లను వీడదీసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా వాటిని సిపిఐ తిప్పి కొడు తుందని, ఇందుకు అవసరమైతే ప్రాణ త్యాగాలకు సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. వి.ఎస్. బోస్ మాట్లా డుతూ వక్ఫ్ చట్టం సవరణ కేవలం ముస్లిం లకు మాత్రమే అన్యాయం జరుగు తుందని భావించ రాదన్నారు. ఈ చట్ట సవరణతో ప్రధాని మోదీ రాజకీయ జీవితం పరిసమాప్తం కానుంద న్నారు. ఈసమావేశంలో మోటూరి కృష్ణప్రసాద్, ఎంబిటి అధికార ప్రతినిధి అమ్జదుల్లా ఖాన్, మునీర్ పటేల్, తొలుత కృష్ణ ప్రసాద్, రచయిత స్కైబాబా, మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్,సయ్యద్ నవీద్, మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మి, మొహమ్మద్ అబ్దుల్ సుభాన్, మౌలానా ఖైరుద్దీన్ సూ, డాక్టర్ ఆసిఫ్ ఉమ్రీ, మెహబూబ్ మదానీలతో పాటు పలువురు మేధావులు పాల్గొన్నారు.



# చందానగర్‌లో ముకుంద జ్యుయెలర్స్ నూతన బ్రాంచ్ గొప్ప ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** నగరంలోని చందానగర్ నందు మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ప్రారంభించారు. శనివారం ఉదయం 11. 00 గంటలకు, చందానగర్ (మాగ్‌డ్రీమ్స్ (కమర్షియల్) సర్వే.నెం.315/2,4వ అంతస్తు, చందానగర్ గ్రామం,శేరిలింగంపల్లి మండల్,కెఎల్ఎం మాల్ పక్కన)లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మంజుల,రఘునాథ్‌రెడ్డి(చందానగర్ కార్పొరేటర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కెపిహెచ్‌బి, ఖమ్మం, కొత్తపేట, సోమాజిగూడ, హనుమకొండ,సుచిత్ర ప్రాంతాలలో తమ బ్రాంచిలను ప్రారంభించామని తెలిపారు. మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో శనివారం చందానగర్ లో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించామని సంస్థ ఎండీ నరసింహారెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరెన్నో బ్రాంచ్లను ప్రారంభిస్తామని తెలిపారు.

# బిసి విద్యార్థుల విదేశీ విద్యానిధిలో అక్రమాలు

## తప్పడు పత్రాలతో అర్హత లేకున్నా లబ్ది

## 20 మందికి నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

### బిసి సంక్షేమ శాఖ విచారణ వేగవంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** బిసి విద్యార్థులకు అమలు చేస్తున్న విదేశీ విద్యా నిధి పథకంలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యం లో బిసి సంక్షేమ శాఖ విచారణ చేస్తోంది. అనర్హులు తప్పుడు పత్రాలతో ఈ పథకంలో కోట్ల రూపాయల మేర లబ్ది పొందినట్లు గుర్తించింది. దీంతో ఈ పథకంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో సుమారుగా 20 మంది విద్యార్థులకు నోటీసులు జారీ చేసినట్టుగా సమాచారం. ఇప్పటికే ఈ పథకం కింద అనర్హులను ఎంపిక చేసినట్టుగా అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించడానికి రూ.20 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ఈ పథకం కింద ఎంపికై విదేశాలకు వెళ్లిన విద్యార్థుల ఆర్థికస్థితి గతులపై బిసి సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టగా, వారిలో పలువురు తప్పుడు పత్రాలను సమర్పించినట్టుగా కనుగొన్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే ఈ విషయమై కొందరు విద్యార్థులకు నోటీసులు జారీ చేసినట్టుగా సమాచారం. ఈ పథకం కింద లబ్దిపొందిన వారిలో ఆదాయపు పన్ను కట్టే వారు కూడా ఉన్నట్లు ఈ విచారణలో తేలింది. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది ఇన్‌కంట్యాక్స్ కట్టే వారు కూడా ఉన్నారని, వారితో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా ఈ పథకం కింద అప్పట్లో దరఖాస్తు చేసుకున్నారని వారిని కూ డా ఎంపిక చేశారని పలువురు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. దీంతో ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులు ఇన్‌కం సర్టిఫికెట్‌లను, తల్లిదండ్రుల ఇన్‌కంకు సంబంధించిన ఆధారాలను మరోసారి సమర్పించాలని బిసి సంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలిసింది. ఒకవేళ ఆ విద్యార్థుల సర్టిఫికెట్లు తప్పు అని తేలితే వారి నుంచి విద్యా నిధి పథకం కింద మంజూరైన నిధులను రికవరీ చేయడంతో పాటు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా వెల్లడవుతోంది.



# ఢిల్లీలో కూలిన భవనం ..11 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఏప్రిల్ 19:** దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది. శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహ్‌సీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు. మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# నాణ్యమైన విత్తనం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి మే 6 నుంచి రెండు వినూత్న కార్యక్రమాలు

### ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

**హైదరాబాద్ (అత్తాపూర్) ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం 116వ అకడమిక్ కౌన్సిల్ సమావేశం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అధ్యక్షతన శని వారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడి టోరియంలో జరిగింది. ఈ సమావేశ వివరాలను ఉపకులపతి మీడియాకు వివరించారు. ఆరు నెలల క్రితం విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తాను విశ్వవిద్యాలయంలో అనేక పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టానన్నారు. భవిష్యత్తులోనూ అవి సాగు తాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ పరిస్థితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీల నేపథ్యంలో శాస్త్రవేత్తల పరిశోధనలు మారాలని ఆయన సూచించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) కాలానుగుణంగా పునర్వ్యవస్థీకరణ అవుతోందని తాను ఆ దిశగానే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మార్పులకు శ్రీకారం చుట్టానన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 300 బోధన సిబ్బంది ఖాళీల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరామన్నారు. ఈ ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామన్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో యేళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువ తకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ఈరోజు అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించిందని జానయ్య తెలిపారు. అందులో భాగంగా తొలుత 10 మంది నేపాల్ విద్యా ర్థులకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా పిహెచ్ చేసిన ప్రతి విద్యార్థికి నెలకి 30 వేల రూపాయలతో ఉపకార వేతనం ఇస్తూ రెండేళ్లపాటు విశ్వవిద్యా లయంలోనే పోస్ట్ డాక్టోరల్ అకడమిక్ అప్రెంటిస్‌షిప్ చేసుకునే అవకాశం ఇస్తూ వారి సేవలను విశ్వవిద్యాలయం వినియోగించుకుంటుందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు కొత్త వ్యవసాయ కళాశాలల్ని ఏర్పాటు చేసినా అందుకు అవసరం ఆయన చర్యలు తీసుకోవడానికి అకాడమిక్ కౌన్సిల్ సంసిద్ధత వ్యక్తం చేసిందని జానయ్య వివరించారు.

అదేవిధంగా రైతాంగానికి మరింత విస్తృత సేవలు అందించడానికి రెండు కొత్త కార్యక్రమాల్ని త్వరలో అమలు చేయనున్నామని ప్రకటించారు. 'నాణ్యమైన విత్తనం రైతుకి నేస్తం' పేరిట వచ్చే జూన్ రెండో తేదీన రాష్ట్రంలోని 12 వేల రెవెన్యూ గ్రామాల్లో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వరి, కంది లు, పెసలు, మినుములు, జొన్న పంటలకు సంబంధించి ఒక గ్రామంలో 35 మంది రైతుల చొప్పున సుమారు 40వేల మంది రైతులకు నాణ్యమైన విత్తనం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా యూరియా వాడకం, పురుగు మందుల సక్రమ వినియోగం, నీటి సమర్ధ యాజమాన్యం వంటి 56 అత్య వసర సాగుకు సంబంధించిన అంశాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు మే 6వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్న దాతల అవగాహన కార్యక్రమం' నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఒక్కో శాస్త్రవేత్త బిఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థి, శిబి విద్యా ర్థులతో కలిసి వారానికి ఒక గ్రామం చొప్పున 6 వారాల్లో 6 గ్రామాలు సందర్శిస్తారని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ 10 ర్యాంకుల జాబితాలో నిలప డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఈ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సిహెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, సౌత్ బిల్డింగ్స్ డివిజన్, ఖైరతాబాద్, హైదరాబాద్
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిబ్ నెం.02/EE/PA to EE/D1/DB/SBD/2025-26/612 తేది: 16.04.2025
ECV: రూ. 1,55,686.00 ... 16.04.2025 ... 24.04.2025 ... https://tender.eprocurement.gov.in
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) తరఫున, సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.NO. 578-PP/CL/ADVT/1/2025-26 తేది: 19.04.2025

# జెఇఇ మెయిన్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు

## అడ్వాన్స్‌కు ఎస్సీ గురుకులాల నుంచి 525 మంది అర్హత

## బిసి గురుకులాల నుంచి 63 మందికి అర్హత

### విద్యార్థులను అభినందించిన సొసైటీ కార్యదర్శులు అలగు వర్షిణి, బడుగు సైదులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించిన జెఈఈ మెయిన్ ఫలితాల్లో వివిధ సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జెఈఈ మెయిన్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి.. జెఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారు. ఎస్సీ గురుకులాల నుంచి 525 మంది జెఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించినట్టు సొసైటీ కార్యదర్శి డాక్టర్ వివిఎస్ అలగు వర్షిణి తెలపగా.. బిసి గురుకులాల నుంచి 63 మంది జెఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారని బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ఎస్సి గురుకుల విద్యార్థులు తమ హవా టాచారు. జెఈఈ అడ్వాన్స్‌కు ఏకంగా 525 మంది అర్హత సాధించారు. అడ్వాన్స్‌డ్‌కి 525 మంది అర్హత సాధించడంతో గురుకుల చరిత్రలోనే కొత్త రికార్డు నెలకొల్పారని సొసైటీ కార్యదర్శి డాక్టర్ వివిఎస్ అలగు వర్షిణి తెలిపారు. కార్పొరేట్ సంస్థల విద్యార్థుల కంటే తామేమీ తక్కువ కాదని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు నిరూపించారని తెలిపారు. జెఈఈ మెయిన్-2025లో గురుకులాలకు చెందిన 525 మంది విద్యార్థులు 61 పర్సంటైల్ కంటే అధికంగా మార్కులు సాధించి జెఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారు. గురుకుల సంస్థ చరిత్రలోనే మొట్టమొదటి ఈ ఘనత సాధించడం ఒక సువర్ణ అధ్యాయమని అలగు వర్షిణి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రైవేటు కోచింగ్ సంస్థలకు ధీటుగా తమ విద్యార్థులకు జెఈఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. జెఈఈ-2025 మెయిన్‌లో(జనవరి, ఏప్రిల్‌లో) రెండు విడతల్లో జరిగిన పరీక్షల్లో అత్యధిక పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. 90 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 40మందని.. 80 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 164 మంది ఉన్నారని తెలిపారు. గౌలిదొడ్డి బాలుర కళాశాలకు చెందిన ఆర్ మణిదీప్ 99.03, కె చరణ్ తేజ్ 98.30, రామ్‌చరణ్ తేజ 98.08 పర్సంటైల్ సాధించినట్టు సెక్రటరీ తెలిపారు. బాలికల కళాశాల విద్యార్థినిలు బి తేజస్విని 98.27, కె.కీర్తన 96.71 పర్సంటైల్ సాధించగా.. షేక్ పేట గురుకులానికి చెందిన టి అఫ్రయాం 97.87, నల్గొండ జిల్లా జివి గూడెం కళాశాలకు చెందిన కె కీర్తన 96.71 పర్సెంటైల్‌లను సాధించారని తెలిపారు. విజయానికి పేదరికం అడ్డుగోడ కాదని.. ఆత్మవిశ్వాసంతో విజయం సాధించిన గురుకుల విద్యార్థులు నిరూపించారన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో నిరుపేద దళిత, రోజుకూలి, పారిశుధ్య కార్మికులకు చెందిన పిల్లలే ఉండడం మరో విశేషమని సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషి చేసిన సిబ్బందిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ డీడీ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్, గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి ప్రత్యేకంగా అభినందించారు.



**బిసి గురుకులాల నుంచి 63 మంది..**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఈఈ) మెయిన్ ఫలితాల్లో బిసి గురుకుల విద్యార్థులు విజయభేరీ మోగించారు. ఫలితాల్లో నవదీప్ 97.43 పర్సంటైల్ సాధించగా.. రాజశేఖర్ రెడ్డి 94.10 పర్సంటైల్ సాధించారని బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వారితోపాటు డి తరుణ్ 93.02 పర్సంటైల్, ఎం జాహ్నవి 92.08 పర్సంటైల్, కె స్వాతి 91.82 పర్సంటైల్ సాధించగా.. ఏడుగురు అబ్బాయిలు 90కి పైగా పర్సంటైల్ సాధించారని.. మొత్తంగా 63 మంది విద్యార్థులు క్వాలిఫై సాధించగా.. వారినందరినీ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంజేపి కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ఐటిల్లో 2025-26 సంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. 90కి పైగా పర్సంటైల్‌ను 9 మంది విద్యార్థులు సాధించగా 63 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారని తెలిపారు. మొత్తం 63మంది విద్యార్థులు అర్హత సాధించగా వారిలో 32 మంది అబ్బాయిలు, 31 మంది అమ్మాయిలు ఉన్నారని సైదులు తెలిపారు. 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన వాళ్లలో 23 మంది అబ్బాయిలు, 18 మంది అమ్మాయిలు ఉన్నట్టు చెప్పారు.

# రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై అధికారుల దృష్టి

## రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ల్యాబ్‌ల ఏర్పాటుకు నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** తెలంగాణలో రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహార నాణ్యతపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఫుడ్ క్వాలిటీ పరీక్షలను హైదరాబాద్ లాంటి సిటీలకే పరిమితం కాకుండా ప్రతి జిల్లాలో చేసే ఏర్పాట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ), భారత ఆహార పరిరక్షణ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం జిల్లాల్లో తనిఖీలకు ఐదు మొబైల్ ల్యాబ్‌లు ఉన్నాయి. అవి హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయి. వీటికి అదనంగా మరో 28 మొబైల్ ల్యాబ్‌లను తీసుకురానున్నారు. ఒక్కోదానికి రూ.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ ట్రక్‌లు, తోపుడు బండ్లు, రెస్టారెంట్లు, రహదారి పక్కన హోటళ్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. జీహెచ్ఎంసీలోనే 70,000పైగా ఆహార విక్రయ కేంద్రాలు ఉంటాయని ఓ అంచనా. చిరుతిళ్ల తోపుడు బండ్లు, ఫుడ్‌ట్రక్‌లు మరో 20,000 వరకు నిర్వహిస్తున్నారు. చాలా వరకు లైసెన్సులు లేకుండానే నడిపిస్తున్నారు. ఆహార పరిరక్షణ విభాగం కింద జిల్లాల్లో తనిఖీల కోసం 32,గ్రేటర్‌లో 30 సర్కిళ్లు ఉన్నాయి. వీటి పరిధిలోని ఆహార కేంద్రాల తనిఖీకి తగినన్ని ల్యాబ్‌లు లేవు. సరిపడా తనిఖీ అధికారులు (ఎఫ్ఎస్‌వోలు) కూడా లేరు. గ్రేటర్‌లో 30 సర్కిళ్లకు 22 మంది ఎఫ్ఎస్‌వోలు మాత్రమే ఉన్నారు.మొబైల్ ఫుడ్ ల్యాబ్ మొబైల్ ఫుడ్ ల్యాబ్ తెలంగాణ రాష్ట్రానికి అంతటికి హైదరాబాద్‌లోని నాచారంలో మాత్రమే ప్రధాన ల్యాబ్ ఉంది. ఇక్కడికి నెలకు 1,400 వరకు శాంపిళ్లు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఒక శాంపిల్ పరిశీలించి 14 రోజుల్లో నివేదిక ఇవ్వాలి. ప్రస్తుతం అంతకంటే ఎక్కువే టైం పడుతోంది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో మరో ఐదు ప్రధాన ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు మొబైల్ ల్యాబ్‌లు కూడా అందుబాటులోకి వస్తే హోటళ్ల నిర్వహణలో నాణ్యత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

# 21 నుండి రైతు మహోత్సవం

## వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణలో రైతు మహోత్సవాన్ని నిర్వహించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్టు వ్యవసాయశాఖ సంచాలకుడు డాక్టర్ బీ గోపీ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఆయన వీటి వివరాలను తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని స్థానిక జీజీ కాలేజీ గ్రౌండ్స్‌లో 21న జరిగే మహోత్సవాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో సుమారు 150 స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు వెల్లడించారు. తెలంగాణతో పాటు, ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ఈ రైతు మహోత్సవ ప్రదర్శనలో ఉంచనున్నట్టు వెల్లడించారు.

# వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు. దాదాపు 90 శాతం మంది రైతులు వేరుశనగను మార్కెట్లో అమ్ముకోగా, ఆలస్యంగా సాగు చేసిన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పంటను తెచ్చారు. క్వాలిటీ బాగా లేదని రైతులకు ధర తగ్గిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, దళారులు తెస్తున్న వేరుశనగకు మాత్రం ఫుల్ రేట్ చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# కూతురి మామతో తల్లి పరార్!

## భర్త ఫిర్యాదుతో పోలీసుల గాలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** కూతురు మామగారితో కలిసి ఒక మహిళ పారిపోయింది. ఇంట్లోని నగలు, నగదు, ఇతర విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లింది. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పారిపోయిన వియ్యంకుడు, వియ్యపురాలి కోసం వెతుకుతున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని బుదౌన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 43 యేళ్ల మమతకు నలుగురు పిల్లలు. ఆమె భర్త లారీ డ్రైవర్. దీంతో అతడు చాలాకాలం ఇంటికి దూరంగా ఉండేవాడు. ఈ నేపథ్యంలో కుమార్తె మామగారైన 46 యేళ్ల శైలేంద్ర, మమత మధ్య యేడాదిగా సంబంధం ఏర్పడింది. భర్త లేనప్పుడు వియ్యంకుడైన అతడ్ని తన ఇంటికి పిలిపించేది. కాగా, ఏప్రిల్ 11న వియ్యంకుడు శైలేంద్రకు మమత ఫోన్ చేసింది. ఆ తర్వాత ఇంట్లో ఉన్న డబ్బు, నగలు, విలువైన వస్తువులను తీసుకుని అతడితో కలిసి పారిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మమత భర్త, శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వియ్యంకుడు, వియ్యపురాలి కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారి ఆచూకీని గుర్తించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

## టాప్ 20లో ఆరు ర్యాంకులు నారాయణకే సొంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జెఇఇమెయిన్- 2025 ఫలితాలలో టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9 వంటి 10లోపు 2 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణినారాయణ, రమా నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో బణి బ్రత మాజీ 1వ ర్యాంకు, టి శివెన్ వికాస్ 9వ ర్యాంక్, సౌరవ్ 12వ ర్యాంక్, ఆర్చిస్మాన్ నంది 13వ ర్యాంక్, సన్నధ్య షరాఫ్ 19వ ర్యాంక్, ఆయుష్ సింఘాల్ 20వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9, 12, 13, 19, 20, 21, 22, 24, 25, 26, 36, 36, 45, 47, 59, 60, 67, 67, 80, 81, 84, 86, 87, 95 25 25 1000 5 165 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్లు తెలిపారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 2, 2, 2, 4, 4, 7, 7, 7, 7, 9, 9, 10 వంటి 10 లోపు 13 ర్యాంకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 94 ర్యాంకులు, 1000 లోపు 750 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3 సార్లు



(2020, 2021, 2025) అలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌కి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 24 మంది ఉండగా, వారిలో 8 మంది (33శాతం) నారాయణ విద్యార్థులు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, పోటీరారని మరోసారి నిరూపించామన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 14.75 లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాయగా, వారిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అనుగుణంగా కేవలం 2.50 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు. ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300/300 మార్కులు సాధించిన విద్యార్థులు వారిలో ఒకరు తెలుగు రాష్ట్రాలకు చెందిన నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చండీగఢ్, తమిళనాడు, గుజరాత్, వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్) నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలవటం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు

# జెఇఇ మెయిన్-2025లో కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల అఖండ విజయం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 పోటీ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100 లోపు 9 ర్యాంకులు సాధించారని స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్ హేమంత్ అభిరామ్ ఆలిండియా 18వ ర్యాంకు, వై జశ్వంత్ చౌదరి 22వ ర్యాంకు, ఎల్ చెర్విత 22వ ర్యాంకు సాధించారని ప్రకటించింది. మొదటి 100లోపు వివిశ కేటగిరిల్లో 18, 22, 22, 26, 31, 34, 53, 60, 74 వంటి 9 ర్యాంకులు సాధించారని.. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.



ఖగోళంలో ఆవిష్కృతం కానున్న అద్భుతం తాలూకు నాసా విడుదల చేసిన ఊహా చిత్రం

# 25న ఖగోళంలో మరో అద్భుతం ఆవిష్కరణ

## చంద్రుడితోపాటు చేరువగా రానున్న రెండు గ్రహాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. సౌర కుటుంబంలోని రెండు గ్రహాలతో పాటు చంద్రుడు (ఆ సమయంలో నెలవంక ఆకారంలో వుంటాడు) సమీపం లోకి రానున్నాయి. దీనని ఖగోళ శాస్త్రవేత్తలు స్మైలీ ఫేస్‌గా నామకరణం చేశారు. ఈ మేరకు నాసాకు చెం దిన సోలార్ సిస్టమ్ సైన్స్ వెబ్‌సైట్ లైఫ్ సైన్స్ వివరాలను వెల్లడించింది. ఏప్రిల్ 25వ తేదీన తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఐదు గంటల మధ్యన శుక్రు డు, శని, చంద్రుడు అతి సమీపంలోకి రానున్నాయి. చంద్రుడు నవ్వుతు వుండే నెలవంక ఆకారంలో దిగువన కనిపించనుండగా శుక్రుడు, శని పైన మెరుస్తున్న రెండు కళ్ల ఆకారంలో కనిపించనున్నాయి. ఈ మూడు గ్రహాలు నవ్వుతున్న ముఖం ఆకృతిలో కనిపించనుండడంతో దీనికి స్మైలీ ఫేస్‌గా శాస్త్రవేత్తలు నామకరణం చేశారు. ఈ అద్భుత దృశ్యం ప్రపంచ వ్యాప్తంగా అన్నిచోట్ల వీక్షించే అవకాశం వుందని శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రుడు, శని గ్రహాలు ప్రకాశవంతంగా వుండడంతో వాటిని మామూ లుగా తిలకించే వీలుంటుందని, అయితే స్మైల్ ఆకృతిలో వుండే చంద్రుడిని మాత్రం స్టార్ గేజింగ్ బూనాక్యులర్ లేదా టెలిస్కోప్ అవసరం వుంటుందని శాస్త్రవేత్తలు తె లిపారు.

# ఎట్టకేలకు భారత్ రానున్న ఎలాన్ మస్క్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** ప్రపంచంలోనే అత్యంత టెక్ బిలియనీర్లలో ఒకరైన ఎలాన్ మస్క్ ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు రానున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత తెలుపడం గమనార్హం. ఇది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే విషయంలో కీలకం కానుంది. దురదృష్టవశాత్తు, టెస్లాలో పనిభారం కారణంగా భారతదేశ పర్యటన ఆలస్యం అయిందన్నారు.
కానీ ఈ సంవత్సరం చివర్లో జరిగే పర్యటన కోసం తాను చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాన్ మస్క్ భారత పర్యటన ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడింది. వాస్తవానికి ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21,22 తేదీలలో భారతదేశానికి రావాల్సి ఉంది. ఈ సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా కలుస్తారని, దీంతో పాటు, టెస్లా దినివీ, అతని బృందం ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులను కలుస్తారని వార్తలొచ్చాయి. కానీ ఇవి ఖరారు కాలేదు. దీనికి ముందు కూడా మస్క్ భారత్ పర్యటన పలు మార్లు వాయిదా పడింది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ వచ్చే పర్యటన భారతదేశానికి మొదటి సందర్శన అవుతుంది.

ఈ సమయంలో మస్క్ భారతదేశంలో టెస్లా తయారీ కర్మాగారం గురించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. మోదీ, మస్క్ ఇప్పటివరకు రెండుసార్లు కలిశారు. వీరిద్దరూ 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా ఫ్యాక్టరీలో కలిశారు.ఆ తర్వాత జూన్ 2023లో న్యూయార్క్‌లో కలుసుకున్నారు.ఎలాన్ మస్క్ భారతదేశంలో 2 నుంచి3 బిలియన్ డాలర్ల పెట్టుబడి గురించి ప్రణాళికలను ప్రకటించే అవకాశం ఉంది.

టెస్లా భారతదేశంలో కార్లను తయారు చేయడమే కాకుండా, ఇక్కడి నుంచి ప్రపంచ దేశాలకు కూడా ఎగుమతి చేయనున్నారు. మరోవైపు చైనా, అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ టెస్లా కార్ల తయారీకి ఇప్పుడు భారత్ మంచి అవకాశమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. దీంతోపాటు ఇండియాలో తయారు చేసి విదేశాలకు కూడా ఎగుమతి చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఐఫోన్లను తయారు చేస్తున్న భారత్, త్వరలో టెస్లా కార్లను కూడా సిద్ధం చేయనుంది. ఇది కాకుండా,మస్క్ త్వరలో భారతదేశంలో ఉపగ్రహ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా ప్రారంభించవచ్చునని తెలుస్తోంది. స్టార్‌లింక్‌కు నియంత్రణ అనుమతులు చివరి దశలో ఉన్నాయని, త్వరలోనే ఆ కంపెనీ లైసెన్స్ పొందే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి.




# శ్రీచైతన్య సెన్సేషనల్ హ్యాట్రిక్ రికార్డ్

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో రెండు ఫస్ట్ ర్యాంకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంక్ వంగా అజయ్ రెడ్డితోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో దేవ్‌దుత్త మజ్హి, ఫస్ట్ ర్యాంక్, తోష్నివాల్ శివేన్ 9వ ర్యాంక్, శక్షం జిందాల్ 10వ ర్యాంక్‌తోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100 లోపు 27 ర్యాంకులు, 1000 లోపు 150 పైగా ర్యాంకులు, ఆల్ కేటగిరిలో 10లోపు 10 ర్యాంకులూ సాధించి రికార్డ్ సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల నుండి ఒకే సంవత్సరం జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులతో హ్యాట్రిక్ రికార్డులు. గత మూడు సంవత్సరాలలో తెలుగు రాష్ట్రాల నుండి వరుసగా జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులు సాధిస్తూ హ్యాట్రిక్ రికార్డ్ సృష్టించిన ఘనత ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమయిందని, ఒకే సంవత్సరం మూడు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఓపెన్ కేటగిరిలో మూడు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో హ్యాట్రిక్ రికార్డుల ఘనత కూడా శ్రీచైతన్యదే అని, ఇంతటి ఘన విజయాలకు కారణమైన శ్రీచైతన్య అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# నేడు బిసి గురుకుల్లోని బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ ప్రవేశ పరీక్ష


## 6,832 సీట్లకు 26,884 దరఖాస్తులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం నేడు(ఆదివారం) ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన 109 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం ప్రకటనలో తెలిపారు. బిసి గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలిపోయిన 6832 బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులను ఈ నెల 6 వరకు స్వీకరించారు. 26,884 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షను నేడు(ఆదివారం)న నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 6, 7, 8, 9వ తరగతుల సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులందరూ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకున్నారని.. దరఖాస్తు చేసుకున్న వారందరూ పరీక్షకు హాజరు కావాలని సైదులు సూచించారు.

# హెచ్‌సియు భూములపై బిజెపిపై తప్పుడు ప్రచారం

## బిఆర్ఎస్ హయాంలో పర్యావరణ విధ్వంసం

### కాంగ్రెస్ సర్కారు అదే కొనసాగిస్తోంది: ఎంపి రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త:** హెచ్‌సియు భూముల అంశంలో భారతీయ జనతా పార్టీపై, ప్రధాని నరేంద్ర మోడీపై అనవసర విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఆ పార్టీ ఎంపి రఘునందన్‌రావు మాజీ మంత్రి కెటిఆర్‌కు సూచించారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, గాలి, నీరు కలుషితం కాకుండా చూడాలని చెబుతున్నవాళ్లే, తమ అభివృద్ధిని ఢిల్లీవాళ్లు భరించలేకపోతున్నారని మాట్లాడుతున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పెద్దగా తేడా లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యావరణ విధ్వంసం జరిగింది. ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. హెచ్‌సియు భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 400 ఎకరాల విధ్వంసాన్ని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచీ తీవ్రంగా ఖండించిందన్నారు. కంచె గచ్చిబౌలి భూముల్లో విధ్వంసంపై 8 మంది బిజెపి ఎంపిలు, ఇద్దరు కేంద్రమంత్రులు కలిసి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో బిజెపికి 8 ఎంపి సీట్లు ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీని సున్నా సీట్లకే పరిమితం చేశారు. మోడీ చిత్తశుద్ధి నిరూపించు కోవాలని మాట్లాడుతున్న కెటిఆర్, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ తప్పుల గురించి మాట్లాడటం లేదు? కంచె గచ్చిబౌలి భూముల విషయంలో అన్ని డాక్యుమెంటరీ ఆధారాలతో కేంద్ర పర్యావరణ శాఖ ముందు బిజెపి ఎంపిలు వాదనలు వినిపించారన్నారు.

# చేనేత చీరెలో మెరవనున్న అందగత్తెలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మిస్ వరల్డ్ పోటీదారులు చేనేత వస్త్రాలు ధరించేలా ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలలో చేనేత థీమ్ ప్రత్యేకంగా నిలువనున్నట్లు సమాచారం. పర్యాటక శాఖ అధ్వర్యంలో పోటీదారులు,ఐరోపా ప్రతినిధులతో మే 15న పోచంపల్లి పర్యటన చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, రాష్ట్రంలో మే 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి.

# అమెరికాను మళ్లీ గ్రేట్‌గా మారుస్తా..

## నా పని చేసుకోనివ్వండి: ట్రంప్




**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ షేర్ చేసిన ఫొటో మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.

దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను' అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని..చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తం చేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనేటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు. పలువురు నెటిజన్లు గార్సియాకు సంబంధించిన పాత చిత్రాలను పంచుకుంటూ.. ఆయన చేతివేళ్లపై 'ఎం-13' అక్షరాలు లేవని పేర్కొంటున్నారు.

# ఇటలీ జైళ్లలో 'ఏకాంత గదులు'



**రోమ్, ఏప్రిల్ 19:** ఖైదీలు ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందు ఇటలీ ప్రభుత్వం వీలు కల్పించింది. ఈ దేశంలో తొలిసారిగా ఓ జైలులో 'ఏకాంత గదుల'ను ఏర్పాటు చేశారు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ వెసులుబాటు కల్పించారు. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఈ ప్రత్యేక సదుపాయాన్ని శుక్రవారం నుంచి అందుబాటులోకి తెచ్చారు. దీనిపై ఖైదీల హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. 'ఏకాంత గదుల ఏర్పాటు మంచిదే. అయితే, దీన్ని వినియోగించుకునే ఖైదీల వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా చూసుకోవాలి' అని హక్కు ల కార్యకర్తలు చెబుతున్నారు.

తమ జీవిత భాగస్వాములు లేదా దీర్ఘకాల సహజీవన భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని, ఆ సమయంలో జైలు గార్డులు ఎవరూ అక్కడ ఉండకూడదు అని ఇటలీలోని కాన్‌స్టిట్యూషనల్ కోర్టు గతేడాది జనవరిలో తీర్పు వెలువరించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఈ చర్యలు చేపట్టారు. అయితే, ఈ తరహా సదుపాయం ఐరోపాలోని చాలా దేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉంది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్‌లోని కొన్ని జైళ్లలోనూ ఖైదీలకు ఏకాంత గదులు ఉన్నాయి.

ఐరోపాలోనే అత్యంత కిక్కిరిసిన జైళ్లు ఇటలీలోనే ఉన్నాయి. అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ దేశంలో 62 వేలమంది ఖైదీలు వివిధ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్నారు. జైళ్ల గరిష్ఠ సామర్థ్యం కంటే ఈ సంఖ్య 21 శాతం ఎక్కువ కావడం గమనార్హం. ఇక, గత కొంతకాలంగా ఖైదీల ఆత్మహత్య ఘటనలు పెరుగుతున్నాయి. మానసిక అనారోగ్యంతో పలువురు బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. ఖైదీలు తమ కుటుంబ సభ్యులకు ఎక్కువసార్లు ఫోన్ చేసుకునే వీలు కల్పించారు. తాజాగా భాగస్వాములతో ఏకాంతంగా కలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు.

# క్రిమియాపై రష్యా నియంత్రణకు సిద్ధమే..

## శాంతి ఒప్పందంపై అమెరికా సానుకూలం

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను గుర్తించడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రెండు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమలులోకి రానుంది. అందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఉక్రెయిన్, యూరోపియన్ అధికారులు పారిస్‌లో పరిశీలించారు. క్రిమియాపై రష్యా నియంత్రణ కొనసాగడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకూలంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. యుఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఈ ప్రతిపాదనపై ఫోన్‌కాల్‌లో చర్చలు జరిపారు.

ఈ శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సానుకూలంగా ఉన్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల పేర్కొన్నారు. యుద్ధాన్ని పూర్తి చేయడానికి ఇది ఓ మంచి అవకాశంగా ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు. రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. అయితే యుద్ధం ముగించడం సాధ్యం కాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని తెలిపారు. కాగా ఈ ఒప్పందంలోని పలు విషయాలపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

వచ్చే వారం లండన్‌లో యూరప్, ఉక్రెయిన్‌తో అమెరికా ఈ విషయంపై చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఐరోపా నేతలతో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి తొందరలోనే ఇది సాకారం కావచ్చని పేర్కొన్నారు. అమెరికా ఓ శాంతి ఒప్పందం ముసాయిదా తయారు చేసి ఐరోపా నేతలకు వెల్లడించగా.. వారి నుంచి సానుకూల స్పందనలు వచ్చినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. యుద్ధం ముగింపులో భాగంగా ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందానికి సంబంధించిన మెమోరాండం ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేశారు. కాగా రష్యానుంచి ఉక్రెయిన్ స్వాధీనం కర్స్క్ ప్రాంతాన్ని మాస్కో దళాలు తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టాయి. యుద్ధానికి ముగింపు పలకాలంటే కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, విదేశీ దళాలను ఉక్రెయిన్‌లోకి అనుమతించకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు రష్యాకు చెందుతాయని అంగీకరించడం వంటి డిమాండ్లను నెరవేర్చాలని రష్యా డిమాండ్ చేస్తోంది.

# బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత హత్య

## తీవ్రంగా స్పందించిన భారత్



**ఢాకా, ఏప్రిల్ 19:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై తాజాగా భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మైనారిటీల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బంగ్లాలో దినాజ్‌పూర్ భబేశ్‌చంద్ర మృతి ఘటన వేళ విదేశాంగ శాఖ స్పందన వచ్చింది. 'బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత భబేశ్ చంద్రరాయ్ కిడ్నాప్, దారుణ హత్య గురించి మా దృష్టికి వచ్చింది. ఆ ఘటన ఎంతగానో కలిచివేసింది. బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనారిటీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది ఇంకో ఘటన. గతంలో ఈ తరహా దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్షలేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ఘటనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎలాంటి సాకులు, వివక్ష లేకుండా మైనారిటీలను రక్షించే బాధ్యత ఈ తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని మరోసారి గుర్తుచేస్తున్నాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

ఉత్తర బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన భబేశ్ చంద్రరాయ్ (58)కు గురువారం సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ఇంట్లోనే ఉన్నానని భబేశ్ అవతలి వ్యక్తికి చెప్పారు. అరగంట తర్వాత నలుగురు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు నరబరి గ్రామంలో భబేశ్ తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కన్పించారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందారు. దుండగులు అతడిని తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై క్రమంగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కూడా స్పందించింది. పొరుగుదేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొంది. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

# ప్రధాని మోడీ సౌదీలో పర్యటన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 22, 23 తేదీల్లో సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు మోడీ ఆ దేశంలో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోడీ సల్మాన్ సహా ఇతర ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే రక్షణ సహకారంపైనా చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన 'మన బహుముఖ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, బలోపేతం చేయడానికి దోహదపడుతుంది. అంతేగాక వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

కాగా, 2016 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లడం ఇది మూడోసారి. గతంలో రెండుసార్లు ఆ దేశానికి వెళ్లారు.

ఆ తర్వాత 2023లో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ ఇండియాలో పర్యటించి జి-20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇరాన్, అమెరికాకలు పరోక్షంగా అణు చర్చలు జరుపుతున్నారు. అంతేగాక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ మోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# బుల్లెట్ తగిలి భారత్ విద్యార్థిని మృతి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లిన భారతీయ విద్యార్థిని ఒకరు అక్కడ జరిగిన కాల్పుల్లో అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారు. అంటారియో ప్రావిన్స్‌లోని హామిల్టన్ నగరంలో బుధవారం సాయంత్రం ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధావా (21) అనే విద్యార్థిని, పనికి వెళ్లేందుకు స్థానిక బస్టాప్‌లో వేచి ఉన్నారు. అదే సమయంలో రెండు కార్లలోని వ్యక్తుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ హర్‌సిమ్రత్ ఛాతీకి తగిలింది.స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు హామిల్టన్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అ యితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెం దినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ కాల్పుల ఘటనతో హర్‌సిమ్రత్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమాయకురాలని పోలీసులు స్పష్టం చేశారు. రెండు వాహనాల మధ్య జరిగిన గొడవలో ఈ దుర్ఘటన జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి లభించిన వీడియో ఆధారంగా, నల్ల కారులోని ప్రయా ణికుడు తెల్ల కారుపై కాల్పులు జరిపినట్లు గుర్తిం చారు. ఘటన అనంతరం రెండు వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. హర్‌సిమ్రత్ రంధావా మృతి పట్ల టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.

హర్‌సిమ్రత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఘటనపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు హామిల్టన్ పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం తెలిసిన వారు లేదా డ్యాష్ కెమెరా ఫుటేజీ ఉన్నవారు తమను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తండ్రి మృతదేహం వద్ద ప్రేయసిని పెళ్లాడిన తనయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** తమిళనాడు రాష్ట్రంలో ఓ యువకుడు తన తండ్రి మృతదేహం ఎదుట ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. కడలూర్ జిల్లా కవణైకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సెల్వరాజ్ కుమారుడు అప్పు లా చదువుతున్నాడు. అదే కాలేజీలో తనతో పాటు చదువుతున్న విజయశాంతిని ఇష్టపడ్డాడు. ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కానీ, జీవితంలో స్థిరపడ్డ తర్వాత వివాహబంధంలోకి అడుగుపెట్టాలని విషయం పెద్దలకు చెప్పారు. దాంతో ఇరువురి కుటుంబాలు భవిష్యత్‌లో వారి పెళ్లికి ఒప్పుకున్నాయి. అయితే, సెల్వరాజ్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. తన పెళ్లిని తండ్రి చూడాలనుకున్న అప్పు కనీసం ఆయన అంత్యక్రియల సమయంలో మృతదేహం ఎదుట పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. దీంతో తన తండ్రి ఆశీస్సులు పొందేందుకు అప్పు తన ప్రియురాలిని ఒప్పించి మరీ ఆమె మెడలో తాళి కట్టాడు. చావుకు వచ్చిన వాళ్లంతా తీవ్రమైన దు:ఖంలోనే అప్పు పెళ్లిని చూసి వారిని ఆశీర్వదించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# చెన్నైలో నటుడు బాబీ సింహా కారు బీభత్సం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏపిల్19:** తమిళ నటుడు బాబీ సింహా కారు ఈరోజు ఉదయం ఎక్కడుతంగల్ చెన్నై విమానాశ్రయం రోడ్డులో బీభత్సం సృష్టించింది. కారు ఇతర వాహనాలపైకి దూసుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆరు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కారు డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడమే ప్రమాదానికి కారణమని పోలీసులు వెల్లడించారు.డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఘటన జరిగిన సమయంలో నటుడు బాబీ సింహా కారులో లేరని పోలీసులు వెల్లడించారు.

# ప్రియుడితో కలిసి భర్త హత్య..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** ఒక మహిళ టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడితో కలిసి అతడి గొంతునొక్కి హత్య చేసింది. మృతదేహాన్ని సీలింగ్‌కు వేలాడదీసి ఆత్మహత్య చేసుకున్నట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో అసలు విషయం తెలియడంతో మహిళ, ఆమె ప్రియుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫతేగంజ్‌లో నివసిస్తున్న కేహర్ సింగ్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. 25 ఏళ్ల రేఖతో 16 ఏళ్ల కిందట అతడికి వివాహం జరిగింది. వారికి నలుగురు పిల్లలున్నారు.కాగా, రేఖకు పింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. కేహర్ సింగ్‌కు ఇది తెలియడంతో ఏడాదిగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్తను హత్య చేసేందుకు రేఖ ప్లాన్ వేసింది. ఏప్రిల్ 13న ఆదివారం రాత్రి టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడు పింటూను తన ఇంటికి పిలిచింది. వారిద్దరూ కలిసి గొంతు నొక్కి కేహర్ సింగ్‌ను హత్య చేశారు. అనంతరం అతడి మెడకు తాడు బిగించి సీలింగ్‌కు వేలాడదీశారు.మరోవైపు సోమవారం తెల్లవారుజామున తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని రేఖ పెద్దగా ఏడుస్తూ పెడబొబ్బలు పెట్టింది. ఇరుగుపొరుగు వారు ఇది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. కేహర్ సింగ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, గొంతు నొక్కి అతడ్ని చంపినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. దీంతో భార్య రేఖను అదుపులోకి ప్రశ్నించారు. ప్రియుడు పింటూతో కలిసి భర్తను హత్య చేసినట్లు ఆమె ఒప్పుకున్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. హతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థులతో మద్యం తాగించిన ఉపాధ్యాయుడు

## సస్పెండ్ చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే గాడి తప్పుతున్నారు. మంచి, చెడుల విచక్షణ మర్చిపోయి ప్రవర్తిస్తూ ఉన్నారు.ఈ క్యాటగిరీ ఉపాధ్యాయులు పిల్లలకు చెడు అలవాట్లు నేర్పుతున్నారు. తాజాగా, ఓ గవర్నమెంట్ టీచర్ విద్యార్థులతో కలిసి మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే పిల్లలకు మందు కలిపి ఇచ్చాడు. చేసిన తప్పుకు శిక్షగా ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని కత్ని జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లాల్ నవీన్ ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి కత్ని జిల్లా, కిర్హానీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం నవీన్ విద్యార్థులతో మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే గ్లాసులో మందు మిక్సింగ్ చేశాడు. పిల్లలతో మందు తాగించాడు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిల్లా వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. పిల్లలతో మందు సిట్టింగ్ వేసిన టీచర్‌పై విమర్శలు మొదలయ్యాయి. నెటిజన్లు తీవ్ర స్థాయిలో అతడిపై మండిపడుతున్నారు. ఆ వీడియో కలెక్టర్ దిలీప్ కుమార్ యాదవ్ దృష్టికి కూడా వెళ్లింది. సంఘటనపై ఆయన సీరియస్‌గా స్పందించారు. నవీన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ఓపీ సింగ్‌ను ఆదేశించారు. ఓపీ సింగ్ విచారణ జరిపిన అనంతరం.. నవీన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై ఓపీ సింగ్ మాట్లాడుతూ ఈ వీడియో అధికారుల దృష్టికి వచ్చింది. అతడ్ని లాల్ నవీన్ ప్రతాప్ సింగ్‌గా గుర్తించాము. వెంటనే ఉద్యోగం నుంచి తీసేశాము అని వెల్లడించారు.

# డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు చాకో అరెస్టు, బెయిల్



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకోను కేరళలోని ఎర్నాకుళం పోలీసులు డ్రగ్స్ కేసులో శనివారం అరెస్టు చేశారు. ఇటీవలే నాన్సి అనే మలయాళ నటి చాకోపై డ్రగ్స్‌కు సంబంధించిన ఆరోపణలు చేయడం తెలిసిందే. సినిమా సెట్‌లో చాకో డ్రగ్స్ సేవించేవాడని ఆ నటి ఆరోపించిన వెంటనే దీనిపై రంగంలో దిగిన ఎర్నాకుళం పోలీసులు శుక్రవారం ఆయన వుండే ప్రాంతానికి వెళ్లి తనిఖీలు చేబట్టారు. అయితే ఆ సమయంలో ఆయన పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోగా శనివారం తిరిగి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యాడు. చాకోను ఎర్నాకుళం నార్త్ పోలీసులు అరెస్టు చేశారు. అ నంతరం చాకో కాల్ డిటేల్‌ను పరిశీలిస్తున్నారు. ఆయన సన్నిహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చాకోపై ఎన్‌డిపి ఎస్‌లోని 27, 29 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. చాకో వద్ద డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నదీ? లేనిది? తెలియరావడంలేదు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు.అయితే ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది.

# ఆడబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో దేశ ప్రజలకు చెప్పాలి

## మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్




**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఢీల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో పట్టుబడ్డ రూ.500 కోట్లు ఎక్కడి నుంచి వచ్చా యన్న విషయంపై కేంద్రప్రభుత్వం దేశప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. మన్కీ బాత్తో చేస్తారో లేదా ఆలిండియా రేడియోలో చెప్తారో అది మీ ఇష్టమన్నారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో మాయవతి ఇంట్లో రూ. 5లక్షలు ఉంటే, సిబిఐ పట్టుకొని, కేసు పెట్టిందని గుర్తుచేశారు. ప్రస్తుతం జడ్జి ఇంట్లో దొరికిన డబ్బు ఎవరిచ్చారు? ఎలా బయట పడిందన్న విషయాలపై ఆరా తీయాల్సిన సిబిఐ, ఈడి, ఐటి, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిజేపి పాలనలో ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనార్టీలపై దాడులు, హత్యలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ హత్యను యాక్సిడెంట్‌గా మారుస్తున్నారని, ఆయన ఆల్కహాల్ తీసుకొన్నట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు. దేశమంతా ముస్లింలు ఆందోళనబాట పట్టారన్నారు. ఎస్సీలకు 15 శాతం, ఒబిసిలకు విద్య, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్సేదేనన్నారు. కర్నాటక ప్రభుత్వ తరహాలో తెలంగాణ, ఎపిలో ఎస్సి, ఎస్టిలకు 24శాతం, ఒబిసిలకు 15 శాతం ప్రభుత్వ కాంట్రాక్టు పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకపక్షం, ప్రతిపక్షం మధ్య వైషమ్యాలు దేశానికి మంచిది కాదని చింతా మోహన్ పేర్కొన్నారు. సమావేశంలో టిపిసిసి కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్‌పై 7 వికెట్ల తేడాతో గుజరాత్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టేబుల్ టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది. అంతకు ముందు గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ (37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులుచేసింది.ఓపెనర్లు అభిషేక్ పొరెల్(18), కరుణ్ నాయర్(31)లు మరోసారి శుభారంభం ఇచ్చి భారీ స్కోర్‌కు పునాది వేశారు. అయితే అర్షద్ ఖాన్ డేంజరస్ పొరెల్‌ను ఔట్ చేసి గుజరాత్‌కు బ్రేకిచ్చాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(28) ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. కరుణ్‌తో కలిసి వేగంగా ఢిల్లీ స్కోర్ బోర్డును నడిపిస్తున్న రాహుల్‌ను ప్రసిధ్ కృష్ణ ఎల్బీగా వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే నాయర్‌ను ఔట్ చేసి ఢిల్లీకి షాకిచ్చాడు. అయితే ట్రిస్టన్ స్టబ్స్(31)జతగా అక్షర్ పటేల్(39) రెచ్చిపోయాడు. వీళ్లిద్దరూ ధాటిగా ఆడడంతో ఢిల్లీ 10 ఓవర్లకు 3వికెట్ల నష్టానికి 105 రన్స్ చేసింది. రషీద్ ఖాన్‌ను ఉతికేసి వీళ్లు తలా ఒక సిక్సర్ బాదారు.

# ఆరెంజ్ ఆర్మీకి కఠిన పరీక్షే

## 7 మ్యాచ్‌లకే సీన్ రివర్స్

## ప్లే ఆఫ్స్‌కు పెరిగిన గ్యాప్

## హ్యాట్రిక్ ఫెల్యూర్స్‌తో సన్‌రైజర్స్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, 18వ సీజనులో ఇకపై హైదరాబాద్ జట్టు కఠినమైన మ్యాచ్‌లను ఎదుర్కోనుంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే మొత్తంగా ఏడు మ్యాచ్‌ల విజయంతో సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ బర్త్‌కి ఢోకా లేనట్లే. ఇప్పటి వరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ వాటిలో కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రస్తుత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ ఓటములను చవిచూడటంతో పేల వమైన నికర రన్ రేట్ 1.217తో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది.

దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నా మిగతా మ్యాచ్‌ల పరిస్థితి చూస్తే కఠిన పరీక్ష తప్పదు. కనీసం మిగిలిన ఐదు మ్యాచ్‌లలో విజయాలు సన్‌రైజర్స్‌కు అవసరం. మొత్తంగా ఆరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి నట్లే. అయితే, మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే 7 విజయాలతో బర్త్‌కి ఢోకా లేనట్లే. మూడు కంటే ఎక్కువ ఓటములు ఎదురైతే మాత్రం బ్యాగ్‌లు సర్దుకోవాల్సిందే. సన్ రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన 5 లీగ్ మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే, 18 పాయింట్లతో ఈసీజన్‌ను ముగిస్తుంది. ప్లే ఆఫ్ స్థానాన్ని దక్కిం చుకోవాలంటే ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచే అవకాశాలు ఉంటాయి. మొత్తంగా 6మ్యాచ్‌లను గెలవ డం ద్వారా సీజన్‌ను 16 పాయింట్లతో ముగిస్తుంది. దీంతో అర్హత సాధించడానికి బలమైన అవకాశం లభిస్తుంది. అదే 14 పాయింట్లు సాధిస్తే సన్ రైజర్స విధి నెట్ రన్ రేట్‌తో పాటు, ఇతర జట్లపై ఆధారపడి ఉంటుంది. టాప్ 4లోకి ప్రవేశించాలనే హైదరాబాద్ ఆశలు నిజం కావాలంటే, ప్రస్తుత నెట్ రన్ రేట్ 1.217 ను మెరుగుపరచడం కీలకం. ఆరెంజ ఆర్మీ మిగిలిన మ్యాచ్‌లలో ఆధిపత్యం చెలాయించి 12 పాయింట్లతో సీజన్ ముగించినా, నెట్ రన్ రేట్ బాగుంటే మాత్రం హైదరాబాద్ జట్టు సేఫ్ జోన్‌లో ఉన్నట్లే. ఇప్పటి నుంచి హైదరాబాద్ మూడు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఓడిపోతే ప్లే ఆఫ్ పోటీ నుంచి తప్పుకుంటారు. అత్యంత పోటీతత్వం ఉన్న ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అర్హత సాధించడానికి 10 పాయింట్లు సరిపోవు. సన్ రైజర్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్, కోల్‌కత్తా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు సొంత మైదానంలో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇవన్నీ గెలవాల్సిన మ్యాచ్‌లే.

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడి యంలో కావ్యమారన్ స్టాండ్స్‌లోఉండటం వల్ల జట్టులో ధైర్యం, ప్రదర్శన పెరుగుతుందని అశించినా, లాభం లేకపోయింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్‌లతో జరిగే కఠినమైన మ్యాచ్‌లు సన్ రైజర్స్ బ్యాటింగ్ లోతును పరీక్షి స్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిలో రెండింటిలో గెలిస్తే ఈక్వేషన్ మారిపోతుంది. పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ వంటి స్టార్ ప్లేయర్లతోపాటు కీలకమైన భారత ఆటగాళ్ళు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇస్తేనే వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయి.


## ఉప్పల్ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు

**హైదరాబాద్ (ఉప్పల్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏకు అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. గతంలో హెచ్‌సిఏ అధ్యక్షునిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించడంతో హెచ్‌సిఏకు అనుబంధంగా ఉన్న లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను అంబుడ్స్‌మన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా తన పేరును తానే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్‌మెన్ తెలిపింది. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని అంబుడ్స్‌మెన్ తీర్పు ఇచ్చింది. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏను అదేశిసించింది. టిక్కెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండోద్దని అంబుడ్స్‌మన్ తేల్చి చెప్పింది. ఉప్పల్ స్టేడియంలో నార్త్ పెవిలియన్ టెర్రస్ స్టాండ్‌కు గతంలో మహ్మద్ అజారుద్దీన్ పేరు పెట్టారు. 2019లో హెచ్‌సిఏ అధ్యక్షునిగా ఉన్న సమయంలో తన పేరుతో స్టాండ్ నిర్మించారు. డిసెంబర్ 7వ తేది 2019లో మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఇండియన్ ఉమెన్ లీగ్‌లో.. ఛాంపియన్‌గా ఈస్ట్ బెంగాల్ క్లబ్

**న్యూఢిల్లీ:** అఖిల బారత ఫుట్‌బాల్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ ఉమెన్ లీగ్ (ఐడబ్ల్యూఎల్)-2024-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఈస్ బెంగాల్ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో తెలంగాణ అమ్మాయి గగులోతు సౌమ్య కీలక పాత్ర పోసించింది. మిడ్‌ఫిల్డర్ పొజిషన్‌లో సౌమ్య మొత్తం 9 గోల్స్ సాధించి, 2024-25 సీజన్‌లోనే అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈస్ట్ బెంగాల్‌కు చెందిన ఫాజిలా ఇక్వాఫుట్ (ఉగాండా) 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఎల్షాదాయ్ అచెమ్‌ఫోంగ్ (ఘనా) 10 గోల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో విదేశీ క్రీడాకారిణులు ఉన్నారు. కాగా ఈ ఏడాది జనవరి 10వ తేదీన మొదలైన ఈ ఉమెన్ లీగ్ ఈ నెల 18తో ముగిసింది. మొత్తం ఇందులో ఎనిమిది జట్లు డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో ఒక్కో జట్టుతో రెండు సార్లు చొప్పున తలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఈస్ట్ బెంగాల్ జట్టు నిర్ణీత 14 మ్యచ్‌లు ఆడి 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.